# నివాస్ న్యూస్

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 325 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, ఆదివారం.23.03.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


## రాష్ట్రవ్యాప్తంగా ఫామ్ పాండ్స్ నిర్మాణానికి శ్రీకారం చుట్టిన ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చ్ 22

ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో రాష్ట్ర వ్యాప్తంగా 1.55 లక్షల సేద్యపు నీటి కుంటల నిర్మాణం.

## తెలంగాణలో ఆర్టీసీ డిపోలకు 20 మహిళా శక్తి బస్సులు




హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 22

వివిధ డిపోలకు బస్సులను కేటాయించిన ఆర్టీసీ తొలి విడతలో 150 మహిళా శక్తి బస్సులు రెండో విడతలో 450 మహిళా శక్తి బస్సులు.

## తెలంగాణలో దంచి కొట్టిన వడగళ్ల వర్షం



హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 22

తెలంగాణ జిల్లాల్లో శుక్రవారం రాత్రి వర్షం దంచికొట్టింది. ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. రైతులకు తీవ్రనష్టం వాటిల్లింది. మరో రెండు రోజులు భారీ వర్షాలు ఉంటాయని వాతావరణ శాఖ చెబుతోంది. రాత్రి భారీ వర్షం కురిసింది. రాత్రంతా ఈదురుగాలులు, భారీ వడగళ్లతో భారీ వర్షం పడింది. తెలంగాణలోని చాలా జిల్లాల్లో అల్లకల్లోల వాతావరణం ఏర్పడింది. హైదరాబాద్ లో దాదాపు ప్రళయమే కనిపించింది. చాలా జిల్లాల్లో వరి, మొక్కజొన్న పంటలు తీవ్ర నష్టపోయాయి. మామిడి కాయలు నేలరాలాయి. కాగజ్ నగర్ లో గోడ కూలి ఓ వ్యక్తి మరణించాడు. ఊహించని విధంగా దాదాపు తుఫానులా వర్షం విరుచుకుపడింది. శనివారం, ఆదివారం కూడా ఇదే పరిస్థితి ఉండనుంది. వర్షాలకు తోడు ఈదురు గాలులు బీభత్సమే సృష్టి స్తున్నాయి. చాలా జిల్లాల్లో పెద్ద చెట్టు కూడా నేలకూ లాయి. కరెంటు స్తంభాలు పక్కకు ఒరిగాయి. వర్షాకాలంలో కూడా ఈ స్థాయి వర్షాలు పడలేదు. అలాంటిది రాత్రి భారీగా కురిసింది. నిజామాబాద్, ఆదిలాబాద్, ఉమ్మడి మెదక్, కరీంనగర్, పెద్దపల్లి, హైదరాబాద్ ఆ చుట్టు పక్కల జిల్లాలు ఉత్తర తెలంగాణ మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. నిజామాబాద్ జిల్లా.. రూరల్ నియోజకవర్గంలోని సిరికొండ, ధర్పల్లి, మండలం మద్దుల్ తండా, హొన్నాజిపేట్, వాడీ, గుడి తండాలో కొండూరు, న్యవ నంది రవుట్ల గ్రామాలలో ఈదురు గాలులతో వడ గండ్ల వానకు వరిగింజలు నేలరాలాయి. ఈదురు గాలులకు వరి పంట నాశనం అయిపోయింది. మరో రెండు రోజులు వర్షాలు ఉండటంతో ముఖ్యమంత్రి రేవంత్ పరిస్థితిని సమీక్షించారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు.

## గుంటూరు జైలు నుంచి పోసాని విడుదల


### పోసానికి నిన్న బెయిల్ మంజూరు.



గుంటూరు నివాస్ న్యూస్ మార్చ్ 22

చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యల కేసులో గత నెల 26న అరెస్ట్ అయిన పోసాని కృష్ణమురళి. విడుదల సమయంలో భావోద్వేగానికి గురైన పోసాని.

## సీఎం చంద్రబాబును కలిసిన ఏఐజీ ఆస్పత్రుల చైర్మన్ నాగేశ్వర్ రెడ్డి



ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చ్ 22

ఆరోగ్య సంరక్షణకు ఏఐ, మెడ్‌టెక్ పాత్రపై నాగేశ్వర్ రెడ్డితో చర్చించాం. ప్రజలకు ఆరోగ్య సంరక్షణను అందుబాటులోకి తెచ్చే విధానాలపై చర్చించాం. ప్రభుత్వం, ఎంఐఎం ఫౌండేషన్ పరస్పర సహకారంపై చర్చించాం.. ఏఐజీ ఆస్పత్రుల డైరెక్టర్ డాక్టర్ రాకేష్ కూడా మంచి సలహాలు ఇచ్చారు : సీఎం చంద్రబాబు

## ఫారెస్ట్ టు బుల్లెట్ బుల్లెట్ టు బ్యాలెట్ టూ అసెంబ్లీ

### కవిత కౌంటర్ కి దిమ్మతిరిగేలా ఎన్కౌంటర్ చేసిన కాంగ్రెస్ ఏకే-47 స్నాప్ సూటర్ సీతక్క



హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 22

సీతక్క మృదు స్వభావి, అడవిలో మానవత్వం ఉన్న మనిషిని చూశారు, క్రూర మృగాల లాంటి మనుషులని చూశారు. మానవత్వానికి మానవత్వంతో, క్రూర మృగాలకు ఏకే 47, బుల్లెట్ తో సమాధానం ఇచ్చారు దండ కారన్య డాన్ సీతక్క. బుల్లెట్ టు బ్యాలెట్ టు అసెంబ్లీ డాన్ గా. పేరుగాంచిన మంత్రి సీతక్క బి ఆర్ ఎస్. ఎం.ఎల్.సి కవిత కౌంటర్కి దిమ్మతిరిగేలా ఎన్కౌంటర్ ఇచ్చారు కాంగ్రెస్ ఫైర్ బ్రాండ్ మంత్రి సీతక్క, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత .సేమ్ రేవంత్ రెడ్డి, ప్రెస్ చేసిన వ్యాఖ్యలు కు సమాధానం ఇస్తు..రాష్ట్ర పరువు తీసింది ఎవరు?, మీ కుటుంబమే రాష్ట్ర పరువు తీసిందన్నారు. మాకు డిల్లీ వ్యాపారాలు తెలియవు, ఢిల్లీ వ్యాపారాలతో రాష్ట్రం పరువు తీసింది మీరు, మీ కుటుంబం అని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీది త్యాగాల చరిత్ర. కరప్షన్ కి కేర్ ఆఫ్ అడ్రస్ బి.ఆర్.ఎస్ అని అన్నారు. మహిళలకు అడుగడుగున అన్యాయం చేసింది బి.ఆర్.ఎస్, మొదటి ఐదు సంవత్సరాల్లో మంత్రి పదవిలో మహిళలు లేరు, మహిళా కమిషన్ కి సభ్యులు లేరు, మహిళలు పొదుపు చేసుకున్న 1800 కోట్ల అభయ హస్తం నిధులు ఇవ్వలేదు, పావలా వడ్డీ ఇవ్వలేదు, మహిళ సంఘాలకు ఇవ్వాల్సిన 3700 కోట్ల వడ్డీలు చెల్లించలేదని అన్నారు. తెలంగాణను మీరు సస్యశ్యామలం చేస్తే, రైతులు ఎందుకు ఇబ్బందులు పడ్డారని ప్రశ్నించారు. మేము పంట కాలువలు మూసివేసినట్లుగా బి ఆర్ ఎస్. తప్పుడు ప్రచారం చేస్తుందని అన్నారు.బి ఆర్ ఎస్ పార్టీ డి.ఎన్.ఏ లోనే కరప్షన్ ఉందన్నారు. ఇష్టానుసారంగా ఎస్టిమేషన్స్ పెంచి దోచుకుతున్నారన్నారు. మీరు నోటిఫికేషన్లు ఇస్తే నియామకాలను ఎవరు అడ్డుకున్నారని ప్రశ్నించారు. మీరు చేయలేని ఉద్యోగాల భర్తీ మేం చేస్తున్నాం, 59 వేల ఉద్యోగాలను భర్తీ చేసామన్నారు. బి ఆర్ ఎస్ పెద్దలు ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు. 10 సంవత్సరాల్లో ఎన్ని ఇండ్లు ఇచ్చారు?, ప్రజలకు ఇండ్లు ఇవ్వలేదు కాబట్టి మిమ్మల్ని ప్రజలు ఇంట్లో కూర్చోబెట్టారని అన్నారు. మేము వచ్చి 15 నెలలు అయింది.. అప్పుడే అన్ని కావాలన్నట్టుగా అక్కసు వెళ్ళ గక్కడం సెలవు కాదన్నారు సబబు కాదన్నారు. ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ దేశం కోసం ప్రాణాలు అర్పించారు. మీరు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి ఇవ్వలేదు, హామీలు తుంగలో తొక్కారని అన్నారు. ఎఫ్ ఆర్ బి ఎం నిబంధనలకు విరుద్ధంగా అప్పుల కోసమే కార్పొరేషన్లను ఏర్పాటు చేసిన సంగతి మాకు తెలవదా అని అన్నారు.. మీరు ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిదని సూచించారు

## సీఎం రేవంత్ రెడ్డితో మాజీమంత్రులు హరీష్ రావు, మల్లారెడ్డి వేర్వేరు భేటీలు



హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 22

సీఎం రేవంత్ రెడ్డిని హరీష్ రావు కలిశారు. ఆయనతో పాటు పద్మారావు కూడా ఉన్నారు. పద్మారావు నియోజకవర్గం సికింద్రాబాద్‌లో కేసీఆర్ మంజూరు చేసిన హై స్కూల్, కాలేజీ పనులను వెంటనే ప్రారంభించాలని సీఎం దగ్గరకు వెళ్ళామని పద్మారావు మీటింగ్ తరవాత మీడియా ప్రతినిధులు చెప్పారు. తాము వెళ్లే సరికి సీఎం రూమ్ నిండా జనం ఉన్నారని.. తాము ఆయనతో ఏమీ మాట్లాడలేదన్నారు. తాము తీసుకెళ్లిన పేపర్లను వేం నరేందర్ రెడ్డి కి ఆ పేపర్ ఇచ్చి వచ్చేసామని పద్మారావు తెలిపారు. పద్మారావు రమ్మన్నాడని నేను వెళ్లానని అంతే అని హరీష్ రావు చెప్పుకొచ్చారు. అయితే ఇలాంటి కీలక సమయంలో సీఎంను విడిగా కలవడం వల్ల ఎలాంటి ప్రచారాలు జరుగుతాయో వీరిద్దరికీ తెలియనిదేం కాదని అనుకోవచ్చు. మరో వైపు మల్లారెడ్డి, ఆయన అల్లుడు రాజశేఖర్ రెడ్డి కూడా సీఎం రేవంత్ ను కలిసారు. ఇటీవలి కాలంలో రేవంత్ తో సంబంధాల కోసం వీరిద్దరూ గట్టిగానే ప్రయత్నిస్తున్నారు. తాము రాజకీయ పరమైన అంశాలతో కలవలేదని.. మెడికల్ కాలేజీ సీట్ల పెంపు గురించి కలిశామని రాజశేఖర్ రెడ్డి మీడియాకు చెప్పారు. మెడికల్ కాలేజీ సీట్ల పెంపు విషయంలో రాష్ట్ర ప్రభుత్వ పాత్ర పరిమితంగా ఉంటుంది. అయినా సహకరించాలని కోరేందుకు కలిసినట్లు అనుకోవచ్చు. అసెంబ్లీలో ప్రభుత్వంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు విరుచుకుపడుతున్నారు. బడ్జెట్ పై ప్రసంగంలో హరీష్ రావు.. .రేవంత్ ను తీవ్ర స్థాయిలో విమర్శించారు. అయితే తర్వాతా వెంటనే ఆయనను కలవడం మాత్రం ఆసక్తికరంగా మారింది. సీఎంను ఎవరైనా కలవొచ్చు కానీ.. ప్రతీ భేటీలోనూ రాజకీయాలు వెదకలేమని కాంగ్రెస్ తో పాటు బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. ఎమ్మెల్యేలు అన్న తర్వాత పనులు ఉంటాయని చేయించుకోవడానికి కొన్ని సార్లు కలవక తప్పదంటున్నారు.

## గంటకు వందల కోట్ల వ్యాపారం.పదుల సంఖ్యలో ఆత్మహత్యలు బెట్టింగ్ యాప్‌లను అపేదెలా?


హైదరాబాద్ నివాస్ న్యూస్

మార్చ్ 22 బెట్టింగ్ యాప్‌ల పేరుతో గంటకు వందల కోట్ల వ్యాపారం జరుగుతోంది..! రోజుకు పదుల సంఖ్యలో ఆత్మహత్యలు చోటు చేసుకుంటున్నాయి..! పట్నమే కాదు ప్రతి పల్లెకూ విస్తరించిందీ బెట్టింగ్ మార్కెట్. కోట్లాది మంది సంపాదనలో 50 శాతానికి పైగా బెట్టింగ్‌పైనే పెడుతున్నారు. మరలాంటి బెట్టింగ్ మాఫియాను మట్టుబెట్టేదెలా..?

యాప్‌లను అపెదెట్లా..?

నిర్వహకులపై ఫోకస్ సరే.. అసలు ట్రాక్ చేసెదెలా..?

బెట్టింగ్ యాప్ ప్రమోటర్లపై కేసులు పెట్టారు. చాలా మందిని విచారణకూ పిలిచారు. పలువురిని అరెస్ట్ కూడా చేశారు. పరారీలో ఉన్నవాళ్ల కోసం వేట సాగిస్తూనే ఉన్నారు. ఇదంతా సరే.. అసలు బెట్టింగ్ అన్నదే లేకుండా చేయడం సాధ్యమేనా..?




నిర్వాహకులను పట్టుకోవడం అయ్యే పనేనా..?

ఇప్పుడిదే పెద్ద సవాల్‌గా మారింది. నిర్వహకులను పట్టుకోవడం అలాగే ఊసరవెల్లిలా రంగులు మార్చే యాప్‌లను నియంత్రించేందుకు టెక్కీలను సైతం రంగంలోకి దించుతున్నారు. బెట్టింగ్ యాప్‌లపై ప్రజల్లోనూ అవగాహణ పెంచేందుకు సిద్ధమవుతున్నారు. ఇక ఐపీఎల్‌తో ఇప్పుడు పోలీసులకు బిగ్ టాస్క్ వచ్చి పడింది. బెట్టింగ్ రాయుళ్లు బెస్ట్ టైమ్‌గా భావించే ఈ ఐపీఎల్‌లో కోట్ల రూపాయల బెట్టింగ్ జరిగే అవకాశాలున్నాయి. గెలుపోటములపైనే కాదు.. బంతిబంతికీ బెట్టింగులు నడుస్తుంటాయి. దీంతో నిఘా పెంచారు పోలీసులు. బెట్టింగు బాబుల బెండు తీయడమే కాదు.. నిర్వహకుల అంతుచూసేందుకు సిద్ధమయ్యారు. మరి చూడాలి ఈ బెట్టింగ్ మాఫియాను ఎలా కట్టడి చేస్తారో..!

# అంతర్జాతీయ కవితా దినోత్సవం

## -ముఖ్య అతిథిగా లయన్ యం.జైపాల్




**పటాన్ చెరు: మార్చి 22 (నివాస్ న్యూస్ ప్రతినిధి)**

ఈ రోజు లైన్స్ క్లబ్ ఆప్ పటాన్ చెరువు ఆధ్వర్యాన, పటాన్ చెరువులోని లయన్స్ భవనంలో పటాన్ చెరువు లయన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులైన లయన్ యం.జైపాల్ ముఖ్య అతిథిగా అంతర్జాతీయ కవిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భముగా వివిధ ప్రక్రియలలో రచనలు చేస్తున్న కవులు తల్లోజు యాదవాచారి,గుండం మోహన్ రెడ్డి,సుధాకర్ నమశివాయలు తమ,తమ కవితలను వినిపించినారు. కవితా గానం అనంతరం లయన్స్ క్లబ్ ఆప్ పటాన్ చెరువు పౌండర్ అధ్యక్షులు లయన్ యం.జయపాల్ అష్టావధాని తల్లోజు రాఘవాచారి,కవులు గుండం మోహన్ రెడ్డి ,సుధాకర్ నమ శివాయలను శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసారు. తమను ఈ విధంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన లయన్స్ క్లబ్ పౌండర్ ఛైర్మేన్ లయన్ యం.జయపాల్ కు సన్మాన గ్రహితలు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ 320డి జిల్లా ఛైర్మేన్ లయన్ బుక్కినేని వెంకటేశ్వర్లు, లయన్ ప్రతాప కృష్ణ గౌడ్ ,లయన్ డా.కిషన్,లయన్.యం.విశ్వనాథం,లయన్ కురుసాల అంజయ్య తదితరులు పాల్గొన్నారు. రచయితలు వివిధ ప్రక్రియలలో రచనలు చేయడం ద్వారా సామాజిక సమస్యలను ఎత్తి చూపుతూ,పరిష్కార మార్గాలకు దిశా నిర్దేశం చేయాలని,ప్రజలలో చైతన్యం కల్పించడం ద్వారా సామాజిక అభివృద్ధికి దోహద పడాలని ఈ సందర్భముగా పలువురు అభిప్రాయ పడ్డారు.


# వాకిటి శ్రీహరి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత కంటి అద్దాల పంపిణీ




**నివాస న్యూస్ ప్రతినిధి**

నారాయణపేట జిల్లా.మక్తల్. నియోజకవర్గం.మంతన్ గౌడ్ గ్రామంలో శాసనసభ్యులు వాకిటి శ్రీహరి సహకారంతో లయన్స్ రామ్ రెడ్డి కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో కంటి శస్త్ర చికిత్స చేసుకున్న వారికి అందజేత.. మఖ్తల్ నియోజకవర్గం మక్తల్ మండలం మంతన్ గౌడ్ గ్రామంలో వాకిటి శ్రీహరి అన్న సేవా సమితి ఆధ్వర్యంలో ఇటీవల ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించగా దాదాపు 52మందికి సమస్యలు గుర్తించి, మహబూబ్ నగర్ లోని కందూరు రాంరెడ్డి కంటి ఆసుపత్రిలో ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు పూర్తి చేశారు. తిరిగి మంతన్ గౌడ్ గ్రామానికి చేరుకున్న వారికి శనివారము రోజు ఉచిత కంటి అద్దాలు, మందులు, పండ్లు%డ% బ్రెడ్లు ఉచితంగా అందజేశారు. కంటి శస్త్ర చికిత్సలు చేసుకున్న వారు గౌరవ ఎమ్మెల్యే కి ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో సైతం మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడుతున్న శ్రీహరి అన్న సేవా సమితి కి తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే తెలపడం జరిగింది , కార్యక్రమంలో నాయకులు ఆంజనేయులు గౌడ్, కృష్ణయ్య గౌడ్ ,కృష్ణ కార్తీక్, శ్రీహరన్న సేవా సమితి సభ్యులు ఏ. రవికుమార్, నూరుద్దీన్ , అసముద్దీన్, బోయ నరసింహ , రామ్ రెడ్డి లయన్స్ ఆసుపత్రి సిబ్బందిసత్యం గౌడ్, ఖాజాద్దీన్ మంతన్ గౌడ్ గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణలో రెవెన్యూ శాఖలో కొత్తగా గ్రామ పాలన అధికారులు ( జిపి ఓ )


GOVERNMENT OF TELANGANA
ABSTRACT

Establishment – Revenue Department – Creation of 10,954 Village Level Officers for appointment in the Revenue Department for strengthening the Village Administration, duly taking option from the Ex-VROs/VRAs and designating them as "Grama Palana Officer (GPO)" – Sanctioned – Orders – Issued.

FINANCE (HRM.I) DEPARTMENT

G.O.Ms.No. 41 Dated:22nd March, 2025.

Read the following:-

1. From the Chief Commissioner of Land Administration, Telangana, Hyderabad, Lr.No.Ser.V(1)/2660580/2024, dt:01.08.2024, 23.12.2024 and 28.12.2024.
2. U.O.No.18441/Ser.II(II)/2024, Rev. (Ser.II) Dept., dt:04.03.2025.

&&&

ORDER:

The Revenue Department vide reference 2nd read above, has requested for creation of 10,954 Village Level Officers for appointment in the Revenue Department for strengthening the Village Administration.

2. Government after careful examination of the proposal, hereby accord sanction for creation of 10,954 Village Level Officers for appointment in the Revenue Department for strengthening the Village Administration, duly taking option from the Ex-VROs/ VRAs and designating them as "Grama Palana Officer (GPO)".

3. The Revenue Department, shall obtain concurrence of Finance (HRM.VII) Department, before initiating process for filling-up of the posts sanctioned in this order, wherever and to the extent the service rules prescribed for direct recruitment.

4. The Revenue Department, Dr.B.R.Ambedkar Telangana Secretariat, Hyderabad, shall take necessary further action in the matter, accordingly.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)

SANDEEP KUMAR SULTANIA
PRINCIPAL SECRETARY TO GOVERNMENT

To
The Revenue (Ser.I) Department,
Dr.B.R.Ambedkar Telangana Secretariat, Hyderabad.
The General Administration (Spl.A) Department,
Dr.B.R.Ambedkar Telangana Secretariat, Hyderabad.
The Chief Commissioner of Land Administration, Telangana, Hyderabad.
Copy to:
All District Collectors.
The Prl. Accountant General (A&E)/(Audit-I)/(Audit-II), Telangana, Hyd.
The Director of Treasuries & Accounts, Telangana, Hyderabad.
The Pay and Accounts Officer, Hyderabad.
The General Administration (Cabinet) Department,
Dr.B.R.Ambedkar Telangana Secretariat, Hyderabad, for information.
The Finance (EBS.VII) Department,
Dr.B.R.Ambedkar Telangana Secretariat, Hyderabad.
The Director (IT), Finance Department,
Dr.B.R.Ambedkar Telangana Secretariat, Hyderabad.
SF/SCs. (117/A1/HRM.I/2025).

//FORWARDED :: BY ORDER//

SECTION OFFICER

**హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 22**

ప్రస్తుతం ఉన్న వీఆర్ఏ, వి ఆర్ ఓ, జి.పి.ఓ లను గా నామకరణం చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన ఆర్థిక శాఖ

# ప్రజల సమస్యలు పట్టించుకోండి సార్


## -ఇస్నాపూర్ మున్సిపల్ కమీషనర్ కు వినతి
## -నవభారత్ నిర్మాన్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు మెట్టుశ్రీధర్



**పటాన్ చేరు: మార్చి 22 (నివాస్ న్యూస్ ప్రతినిధి)**

ఇస్నాపూర్ మున్సిపల్ కమీషనర్ శ్రీహరిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. మున్సిపల్ పరిధిలోని కాలనీల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు కమీషనర్ దృష్టికి తీసుకెళ్ళినట్టు మెట్టుశ్రీధర్ తెలపడం జరిగింది. ముఖ్యంగా వర్షాకాలంలో ముత్తంగి చెరువు నీరు చిట్కుల్ పరిధిలోని నూతన కాలనీలైన సాయి కాలని పార్థసారథి నగర్ డిఫెన్స్ కాలనీ నాగార్జున కాలనీల ప్రజలు ఎదుర్కొన్న సమస్యలను వివరించడం జరిగింది. కాలనీల సి.సి రోడ్డు డ్రైనేజి సమస్యలు కూడా కమీషనర్ కు వివరించినట్టు వాటి పరిష్కారానికి భవిషత్ లో తగు చర్యలు తీసుకోవాలని మెట్టుశ్రీధర్ కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ వై ఎస్సార్ సి.పి రాష్ట్ర నాయకులు డప్పు రాజు కాంటా రాములు పాల్గొనడం జరిగింది.

# మార్నింగ్ వాకింగ్ చేస్తున్న అడిషనల్ ఎస్పీని ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు, స్పాట్ లోనే మృతి



**హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 22**

హయత్‌నగర్ - లక్ష్మారెడ్డి పాలెం కాలనీ జాతీయ రహదారిపై ఉదయం 4.30 గంటలకి వాకింగ్ చేస్తూ రోడ్డు దాటుతున్న అడిషనల్ ఎస్పీ టీ ఎం నందీశ్వర బాబ్జీని ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు మొదటగా ఒక బస్సు ఢీ కొట్టడంతో కిందపడ్డ నందీశ్వర బాబ్జీ వెనకాలే వచ్చిన నూజివీడు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఎక్కడంతో బాబ్జీ అక్కడికక్కడే మృతి ప్రస్తుతం రాచకొండ కమిషనరేట్ కంట్రోల్ రూంలో విధులు నిర్వహిస్తున్న టి.ఎం నందీశ్వర బాబ్జీ

# బీబీనగర్ తాసిల్దార్ సస్పెన్షన్?



**యాదాద్రి జిల్లా నివాస్ న్యూస్ మార్చి 22**

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం తహశీల్దార్ ను కలెక్టర్ హనుమంతరావు,ఈరోజు సస్పెండ్ చేశారు. బీబీనగర్ మండలం పడమట సోమారం,గ్రామంలో ఫీల్డ్ లో ప్లాంట్లు ఉన్నప్పటికీ క్షేత్రస్థాయిలో పరిశీలన చేయకుండా పాసుబుక్కు డేటా కరెక్షన్ ద్వారా పాస్ బుక్స్ జనరేషన్ కు బాధ్యులైన తాసిల్దార్ ను సస్పెండ్ చేశారు. రెవెన్యూ అధికారులు.. తహశీల్దార్ శ్రీధర్ ఖాళీ స్థలానికి పాసు పుస్తకం జారీచేసిన విషయమై వచ్చిన అభియోగాల నేపథ్యంలో ఆయనపై సస్పెండ్ వేటు పడింది. బీబీనగర్ మండలం పడమట సోమారం గ్రామంలో ఫీల్డ్ లో ప్లాట్లు ఉన్నప్పటికి క్షేత్రస్థాయిలో పరిశీలన చేయకుండా పాసుబుక్ డేటా కరెక్షన్ ద్వారా పాసుబుక్ జనరేషన్ కు బాధ్యులయిన తహశీల్దార్ ను జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేశారు. రెవెన్యూ అధికారులు తప్పిదాలు చేసినట్లయితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇటీవల ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో రెవెన్యూ శాఖలో అక్రమాల పర్వం ఒక్కొటిగా బయటపడుతున్నాయి. ఇటీవల మోతే మండలం తహశీల్దార్ సంఘమిత్ర సహా ఆర్ఐ, మీ సేవ నిర్వాహకులు పహాణీల టాంపరింగ్ కేసు లో సస్పెండ్ కు గురికాగా, పోలీసు కేసులతో రిమాండ్ కాబడ్డారు.

# బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలి

## మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి





నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం చందాపూర్ గ్రామానికి చెందిన మహేష్ అనే యువకుడు శుక్రవారం కరెంటు షాక్ తో మృతి చెందిన విషయం తెలిసిందే ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి.శనివారం బాధ్యత కుటుంబాన్ని పరామర్శించారు ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ విద్యుత్. అధికారుల నిర్లక్ష్యంతోనే మహేష్ మృతి చెందాడా ని రూపాయలు కోటి నష్టపరిహారం చెల్లించాలని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి డిమాండ్ చేశారు

# మే మొదటి వారంలో తెలంగాణ ఇంటర్ రిజల్ట్స్

## విద్యార్థులకు సమయమొచ్చింది

**హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చ్ 22**


తెలంగాణ రాష్ట్రంలో ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ వార్షిక పరీక్షలు గురువారం (మార్చి 20)తో ముగిశాయి. 16 రోజులపాటు కొనసాగిన పరీక్షలు పూర్తి కావడంతో విద్యార్థులు సంతోషంగా ఇంటిబాట పట్టారు. పరీక్షల సమయంలో ఒత్తిడితో గడిపిన విద్యార్థులు ఇప్పుడు విశ్రాంతి తీసుకునేందుకు సిద్ధమయ్యారు. ఇక ఒకేషనల్ బ్రిడ్జి కోర్సు పరీక్షలు మార్చి 22తో ముగియనున్నాయి. పరీక్షల అనంతరం రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు విద్యార్థులతో కిక్కిరిశాయి. విద్యార్థులు తమ సహాధ్యాయులతో ఆనందం పంచుకుంటూ సెల్ఫీలు తీసుకుంటూ సందడి చేశారు. మరోవైపు ఇంటర్ జవాబు పత్రాల మూల్యాంకనం బుధవారం (మార్చి 19) నుంచే ప్రారంభమైంది. మొత్తం 19 మూల్యాంకన కేంద్రాల్లో ఈ ప్రక్రియ జరుగనుంది. అధికారుల ప్రకారం, ఏప్రిల్ మూడో వారంలో ఫలితాలు వెలువడే అవకాశం ఉంది.

రైల్వే స్టేషన్లు, బస్టాండ్లలో సందడి

ఇంటర్మీడియట్ పరీక్షలు ముగియడంతో విద్యార్థులు ఇళ్లకు పయనమయ్యారు. రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు విద్యార్థులతో కిక్కిరిశాయి. వారం రోజులుగా హాస్టళ్లలో, అద్దె గదుల్లో ఉండి పరీక్షలకు సిద్ధమైన వారు ఇప్పుడు ఇంటిబాట పట్టారు. చివరి రోజు పరీక్ష రాసిన విద్యార్థులు సంతోషంతో హల్‌చల్ చేస్తూ, సెల్ఫీలు తీసుకుంటూ సందడి చేశారు. కొందరు తమ స్నేహితులను ఆలింగనం చేసుకుంటూ ఎగ్జామ్ సెంటర్ల వద్ద వీడ్కోలు చెప్పుకున్నారు. పరీక్షల ఒత్తిడిలో ఉన్న వారు ఇప్పుడు విశ్రాంతి తీసుకుంటూ కుటుంబంతో సమయాన్ని గడిపేందుకు సిద్ధమయ్యారు. ఏప్రిల్ మూడో వారంలో ఫలితాల విడుదల ఉండడంతో విద్యార్థులు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు.

మూల్యాంకనం ప్రక్రియ ప్రారంభం

ఇంటర్ పరీక్షలు ముగియగానే జవాబు పత్రాల మూల్యాంకనం బుధవారం (మార్చి 19) నుంచే ప్రారంభమైంది. మొత్తం 19 మూల్యాంకన కేంద్రాల్లో ఈ ప్రక్రియ కొనసాగనుంది. ప్రతి మూల్యాంకన కేంద్రంలో 600 నుంచి 1200 మంది సిబ్బంది మూల్యాంకన విధుల్లో పాల్గొంటారు.



ఆధార్ బేస్డ్ బయోమెట్రిక్ హాజరు

ఇంటర్ బోర్డు ఈ సంవత్సరం ఆధార్ బేస్డ్ బయోమెట్రిక్ హాజరు విధానాన్ని ప్రవేశపెట్టింది. మూల్యాంకన కేంద్రాల్లో పని చేసే ప్రతి ఉపాధ్యాయుడు వేలిముద్రలు లేదా ఫేసియల్ రికగ్నిషన్ ద్వారా హాజరు నమోదు చేయాల్సి ఉంటుంది. ఈ విధానం ద్వారా అక్రమాలను అరికట్టడంతో పాటు, పారదర్శకత పెరుగుతుందని అధికారులు చెబుతున్నారు.

ఇంటర్ బోర్డు కొత్త యాప్

మూల్యాంకన ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ (బి ఐ ఈ) కొత్తగా బి ఐ ఈ యాప్‌ను ప్రారంభించింది. ఈ యాప్‌లో మూల్యాంకన కేంద్రాల్లో హాజరు, మార్కుల ఎంట్రీ వంటి వివరాలను నమోదు చేయవచ్చు.

ఫలితాల విడుదల తేదీ

మూల్యాంకన ప్రక్రియ ఏప్రిల్ 10 వరకు కొనసాగనుంది. ఈ ప్రక్రియ పూర్తయిన 10 రోజుల్లో మార్కులను ఎంటర్ చేసి, ఫలితాలను విడుదల చేసే ఏర్పాట్లు చేస్తున్నారు. అంటే ఏప్రిల్ మూడో వారంలో ఇంటర్ ఫలితాలు వెలువడే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.


ముఖ్యాంశాలు

మార్చి 20 – ఇంటర్ పరీక్షలు ముగింపు
మార్చి 19 – ఏప్రిల్ 10 – మూల్యాంకన ప్రక్రియ
బి ఐ ఈ.యాప్ ద్వారా హాజరు, ఫలితాల ఎంట్రీ
ఏప్రిల్ మూడో వారం – ఫలితాల విడుదల

# బ్యాంకు ఉద్యోగస్తుల సమ్మె వాయిదా..?

**హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 22**

బ్యాంకు ఉద్యోగులుతమ డిమాండ్లను నెరవేర్చా లంటూ మార్చి 24, 25 తేదీల్లో ది యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ యూఎఫ్ బీయూ, సమ్మె చేస్తామని ప్రకటన చేసిన విషయం తెలిసిందే. అయితే, యూఎఫ్‌బీయూ, సెంట్రల్ లేబర్ కమిషనర్ మధ్య శుక్రవారం సాయంత్రం సమావేశం జరిగింది. దీనిపై చర్చలు జరిపిన తరువాత రెండు రోజుల దేశవ్యాప్త బ్యాంక్ సమ్మె నిర్ణయాన్ని యూఎఫ్‌బీయూ వెనక్కి తీసుకుంది.ఐదు రోజుల పనిదినాల డిమాండ్ అమలు విష యాన్ని తాను వ్యక్తిగతంగా పరిశీలిస్తానని కేంద్ర కార్మిక కమిషనర్ హామీ ఇచ్చారని చెప్పింది. ఈ సానుకూల పరిణామాల నేపథ్యంలో సమ్మెను ఒకటి లేదా రెండు నెలలు వాయిదా వేయా లని తాము నిర్ణయించుకు న్నామని పేర్కొంది. తదుపరి రౌండ్ చర్చలు ఏప్రిల్ మూడవ వారంలో జరగనున్నాయి. యూఎఫ్‌బీయూ మొదట తీసుకున్న నిర్ణయం ప్రకారం.. సమ్మె జరిగితే మార్చి 22 నుంచి మార్చి 25 వరకు దేశవ్యాప్తంగా బ్యాంకింగ్ సేవలకు అంతరాయం కలిగేది. ఎందుకంటే మార్చి 23న కూడా బ్యాంకులకు సెలవు దినం ఉంది. సమ్మె జరిగితే దీనివల్ల నగదు లావాదేవీలు, చెక్ క్లియరింగ్, చెల్లింపులు, రుణాల ప్రక్రియ వంటి వాటిపై ప్రభావం పడేది. యూఎఫ్‌బీయూలో ఏఐబీఈఏ, ఏఐబీఓసీ, ఎన్‌సీబీఈ, ఏఐబీఓఏ




సహా 9 బ్యాంకు ఉద్యోగుల సంఘాలు ఉంటాయి. ఈ ప్రభుత్వ, ప్రైవేట్, విదేశీ, సహకార, ప్రాంతీయ గ్రామీ ణ బ్యాంకులలో ఎనిమిది లక్షలకు పైగా ఉద్యోగులు పనిచేస్తుంటారు. యూఎఫ్‌బీయూ డిమాండ్లలో ప్రస్తుత ఉద్యోగులపై పనిభారాన్ని తగ్గించడానికి, కస్టమర్ సేవలను మెరుగుపరచ డానికి అన్ని కేడర్లలో సిబ్బం దిని నియమించాలన్న డిమాండ్ కూడా ఉంది.

# నల్గొండ జిల్లాలో టెన్త్ పేపర్ లీక్!

**నల్గొండ జిల్లా నివాస్ న్యూస్**

మార్చ్ 22 నకిరేకల్ పట్టణం కడపర్తి రోడ్ లోని ఎస్ఎల్బీసీ బాలుర గురుకుల పాఠశాల సెంటర్లో తెలుగు పేపర్ లీక్ కలకలం బయటపడ్డ విద్యాశాఖ, పోలీసుల నిర్లక్ష్యం నిన్న ఉదయం విద్యార్థులకు ప్రశ్నా పత్రం ఇచ్చిన 10 సెకన్ల వ్యవధిలోనే సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టిన ప్రశ్నాపత్రం పేపర్ లీక్ వ్యవహారంలో విద్యాశాఖ అధికారుల ప్రమేయం పై అనుమానం.. విషయం బయటకు పొక్కకుండా జాగ్రత్త పడ్డ అధికారులు గుట్టు చప్పుడు కాకుండా విచారణ చేపట్టిన ఉన్నతాధికారులు.. ఎగ్జామ్ సెంటర్ లోకి మొబైల్ ఎలా



వెళ్లిందనే దానిపై ఆరా ఎగ్జామ్ సెంటర్ నుంచి వాట్సాప్ ద్వారా బయటికి వచ్చిన ప్రశ్నపత్రం క్షణాల్లో సదరు ఎగ్జామ్ సెంటర్ కు జీరాక్స్ ద్వారా ఆన్సర్ షీట్స్ అందించారన్న ఆరోపణలు ప్రైవేట్ స్కూల్స్ తో విద్యాశాఖ అదికారులు కుమ్మక్కైనట్టు ఆరోపణలు ఇష్యూ సిల్లీగా క్లోజ్ చేసేందుకు జరుగుతున్న అధికారుల ప్రయత్నాలు.

# క్రికెట్ బెట్టింగ్ కు పాల్పడితే కఠిన చర్యలు.మక్తల్ ఎస్సై.




**నివాస్ న్యూస్ ప్రతినిధి**

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం ప్రస్తుతం ఐపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ నడుస్తున్నందున చాలామంది యువత ఈజీ మనీ కోసం వెడ్డింగ్ పాల్పడుతున్నారని అలాంటి వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని మక్తల్ ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపారు క్రికెట్ బెట్టింగ్ వల్ల యువత ఆర్థికంగా దెబ్బతిని సూసైడ్ చేసుకొని ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందని యువత అలాంటి వాటికి దూరంగా ఉండాలని కోరుతూ బెట్టింగ్ నిర్వహించే వారిపై పోలీస్ నిగా ఏర్పాటు చేశామని తెలిపారు.

# పేలుడుకు బలిఅయినా కార్మికుడు



**నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాప్రా కుషాయిగూడ**

మేడ్చల్ జిల్లా: కుషాయిగూడ పారిశ్రామికవాడలో చెత్త తీసుకెళ్లే కార్మికుడు చెత్త తీసి ట్రాక్టర్ లో లోడ్ చేస్తున్న క్రమములో ఒక్కసారిగా భారీ శబ్దంతో ఏదో గుర్తుతెలియని వస్తువు పేలడం తో కార్మికుడు అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న కుషాయిగూడ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు.

# నీటిని పొదుపు చేద్దాం. భవిష్యత్ తరాలకు అందిద్దాం

## ప్రధానోపాధ్యాయులు దండు శేఖర్.



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం అంతర్జాతీయ నీటి దినోత్సవం సందర్భంగా ప్రాథమిక పాఠశాల ముడుమాల ప్రధానోపాధ్యాయులు దండు శేఖర్ ఆధ్వర్యంలో 1.నుండి 5.వ విద్యార్థులు గ్రామ పురవీధుల గుండా నీటి పొదుపుపై అవగాహన ర్యాలీ నిర్వహించి గ్రామ ప్రజలలో నిత్యం జీవితంలో నీటి వినియోగం, నీటి ఆవశ్యకత, నీటి వనరుల సంరక్షణ, నీటి అవసరం, నీటి పొదుపు, నీరు వృధా చేయకుండా తీసుకోనే జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. తదనంతరం గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామ ప్రజలు, విద్యార్థులు, ఉపాధ్యాయులందరితో నీటి ప్రతిజ్ఞ చేయించటం జరిగింది.. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ జయమ్మ, ఉపాధ్యాయులు భారతి, రవికుమార్, జ్యోతి, పద్మావతమ్మ, వాలంటీర్ నిజగుణ శివయోగి, సర్వీస్ పర్సన్స్ యండి సోఫీ, శివమ్మ, మధ్యాహ్న భోజన సిబ్బంది పద్మమ్మ, నర్సమ్మ,చాంద్ బీ,సురేష్, మరియు గ్రామ ప్రజలు యండి మౌలా విజయ్ మోహన్ రెడ్డి, బషిర్, హనుమంతు, మారేప్ప, వీరేష్, ఉసేన్,రాజేష్, హన్మంతు, గుండప్ప, ఆశన్న, మారేప్ప, తాయప్ప, బాలప్ప, హెల్త్ సిబ్బంది నర్సమ్మ, పద్మమ్మ తదితరులు పాల్గొన్నారు

# ఆశావహులకు బిగ్ అలర్ట్'స్థానిక' ఎన్నికలు అప్పుడే.

**హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చ్ 22**

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ తేదీలపై మరోసారి ప్రచారం మొదలైంది. ఇన్నాళ్లు బీసీ రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణను పూర్తి చేయాలనే లక్ష్యంతో స్థానిక సంస్థల ఎన్నికలను తాత్కాలికంగా వాయిదా వేశారు. ఈ రెండింటికీ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చట్టబద్ధత కల్పించింది. అసెంబ్లీలో బీసీ, ఎస్సీ వర్గీకరణ బిల్లులను ప్రవేశపెట్టి ఆమోదించారు. ఒకటి రెండు రోజుల్లో గవర్నర్సంతకం చేశాక గెజిట్ విడుదల కానుంది. రాష్ట్రంలోని అన్ని స్థానిక సంస్థల పాలకవర్గాల గడువు ఇప్పటికే ముగిసింది. దీంతో ఒక్కొక్క దానికి ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం పట్టుదలతో ఉంది. రాష్ట్రంలోని ఏ స్థానిక సంస్థలకూ పాలకవర్గాలు లేవు. వచ్చే ఏడాది జనవరి, ఫిబ్రవరిలో జీహెచ్ఎంసీకి సైతం ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ఆ సమయం వరకు అన్ని స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. అందుకే జూలైలో స్థానిక ఎన్నికలు నిర్వహించాలని ప్రాథమికంగా నిర్ణయించారు. మొదటి జెడ్పీటీసీ, ఎంపీటీసీ.. ఆ తరువాత సర్పంచ్, అనంతరం మున్సిపల్ ఎన్నికలు నిర్వహించనున్నారు. ఇలా వరుసగా మూడు రకాల ఎన్నికలు జరగనున్నాయి.

ప్రధాని మోడీకి వినతిపత్రం..

బీసీ బిల్లుపై ప్రధానమంత్రి నరేంద్రమోడీని కలిసి వినతిపత్రం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ సందర్భంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌లు కల్పించాలని కోరనున్నారు. అన్ని రాజకీయ పార్టీలు కలిసి అసెంబ్లీలో తీర్మానం చేసినందున, ఆయాపార్టీల ప్రతినిధులు వినతి మేరకు బీసీ బిల్లులకు ఆమోదం వస్తుందనే అంచనాలో కాంగ్రెస్ అధినాయకత్వం ఉన్నట్లు తెలుస్తోంది. దీనిపై స్పష్టత రావడానికి మరికొంత సమయం పడుతుందని, అప్పటివరకు స్థానిక సంస్థల ఎన్నికల జోలికి వెళ్లవద్దని, కేంద్రానికి 2, 3 నెలల సమయం ఇచ్చాక.. అప్పటికీ కేంద్రం షెడ్యూల్-9లో చేర్చకుంటే తదుపరి కార్యాచరణపై ఆలోచించాలని ప్రభుత్వ పెద్దలుత చూస్తున్నారు.

ముగిసిన పాలకవర్గాలు..

గ్రామ పంచాయతీలకు పాలకవర్గాలు లేక ఏడాది కావొస్తోంది. ఇక జెడ్పీ, మండల పరిషత్‌లకు 8 నెలలు కావొస్తుంది. మున్సిపాలిటీల పాలకవర్గాల గడువు ముగిసి రెండు నెలలు అయ్యింది. వీటితో పాటు సహకార సంఘాల పదవీకాలాన్ని 6 నెలల పాటు పొడగించారు. ఇవన్నీ పూర్తయిన తర్వాత సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది.

బీసీ గణనతో మార్చిలో ఎన్నికలు మిస్..

అనుకున్న షెడ్యూల్ ప్రకారం మార్చిలో ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. ఎన్నికల నిర్వహణకు అన్నిరకాల ఏర్పాట్లు జరిగాయి.కానీ, చివరి నిమిషంలో బీసీ గణనకు




మరో సారి గడువు ఇవ్వడం, దానికి చట్టబద్ధత కల్పించడం కోసం ఎన్నికలు వాయిదా పడ్డాయి. ఇప్పుడు బీసీ బిల్లుపై కేంద్రం స్పష్టత, మరోవైపు వేసవిలో తాగు, సాగునీరు , విద్యుత్ సమస్యలు సహజంగానే ఉండే అవకాశం ఉన్నది. అందుకే జూన్మధ్య నుంచి ఎన్నికల రిజర్వేషన్అధికారిక ప్రక్రియను ప్రారంభించడంతో జులైలో ఎన్నికలు జరుగుతాయని పార్టీ నాయకులు చెబుతున్నారు. అప్పటికల్లా వర్షాలు కురుస్తాయని, విద్యుత్, సాగు, తాగు నీటి సమస్యలు తీరుతాయని పార్టీనాయకులు అంచనా వేస్తున్నారు. ఫలితంగా అధికార పార్టీకి అనుకూలమైన వాతావరణం ఏర్పడుతుందని భావిస్తున్నారు. ఇలా చేయడం వలన పార్టీకి సానుకూల ఫలితాలు వస్తాయని విశ్లేషిస్తున్నారు.

నిధుల రావాలంటే ఎన్నికలు జరగాల్సిందే..

స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడంతో కేంద్ర ప్రభుత్వం నిధుల విడుదలను నిలిపేసింది. మరోవైపు గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టాలంటే పాలకవర్గం ఆమోదం తప్పనిసరి. అత్యవసరమైన పనులు మినహా మిగిలిన పనులు చేయడానికి అవకాశం లేదు. ఇక కేంద్రం నుంచి రావాల్సిన నిధులు ఏడాదిగా నిలిచిపోయాయి. దీంతో స్థానిక సంస్థలు నిధుల కొరతతో ఇబ్బందులు పడుతున్నాయి. ప్రత్యేక అధికారులు 2 రకాల విధులు నిర్వహించడం కష్టంగా మారిందని టాక్. అదే సమయంలో రాజకీయంగా పార్టీ కోసం కష్టపడ్డ నాయకులకు గుర్తింపు ఇవ్వడానికి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించి వారికి అవకాశం కల్పించాలని అధికార పార్టీ చూస్తుంది. ఏ రిజర్వేషన్ కింద ఎవరిని బరిలో నిలబెట్టాలనే దానిపై ఇప్పటికే క్లారిటీ వచ్చినట్లు తెలిసింది. దీంతో ఎన్నికల బరిలో నిలవడానికి అధికార పార్టీ పూర్తిస్థాయి సన్నద్ధతతో ఉన్నట్లు తెలుస్తోంది.

# మీరిచ్చే రక్తం వేరొకరికి జీవితం

## ఒకరికి దానం మరొకరికి ప్రాణం రక్తదానం చేయండి ప్రాణదాతలుకండి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్, 74వ వార్డు కార్పొరేటర్ వంశీరెడ్డి




**గాజువాక, నివాస్ న్యూస్ మార్చి 22**

మహా విశాఖ నగరపాలక సంస్థ 74వ వార్డు దయాల్ నగర్ లో రక్తదానం శిబిరం అర్క ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ బాల గణేష్ యూత్ ఆధ్వర్యంలో స్వర్గీయ శ్రీ పెంటకోట యుగంధర్ ప్రధమ వర్ధంతి సందర్భంగా వందే భారత్ బ్లెడ్ సెంటర్ సౌజన్యంతో రక్తదానం శిబిరం దయాళ్ నగర్ గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 74వ వార్డు కార్పొరేటర్ తిప్పల వంశి రెడ్డి విచ్చేసి రక్తదాన శిబిరం ప్రారంభించి రక్తదానం చేశారు. వంశి రెడ్డి మాట్లాడుతూ సమ సమాజ స్థాపనకు కృషి చేస్తు మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్న యువతకి ఎల్లప్పుడూ నా ప్రోత్సాహం ఉంటుంది అని తెలియజేస్తూ, రక్తదానం చేయండి ప్రాణలు కాపాడండని నినాదాలు ఇచ్చారు ఈ కార్యక్రమం నిర్వహించిన యువతని అభినందించారు వినోద్ బాలు, అనపర్తి శ్రీనాథ్, భీశెట్టి పవన్ కుమార్, ఆడారి బాలశ్రీను. మరియు బుద్దా నాగేశ్వరరావు, భీశెట్టి శ్రీను, భీశెట్టి గణేష్, అమ్మతల్లినాయుడు, పెంటకోట సోమినాయుడు, శరగడం నగేష్ ,ఆడారి అప్పారావు, బుద్దా గంగేశ్వరరావు, అర్క ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, దయాల్ నగర్ యువత పాల్గొని నిర్వహించారు.

# ప్రముఖ లెజెండ్ బాక్సర్ జార్జ్ ఫోర్ మెన్ మృతి

**హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 22**

ప్రముఖ బాక్సింగ్ దిగ్గజం జార్జ్ ఫోర్‌మెన్(76) ఈరోజు కన్నుమూశారు. ఈ విషయాన్ని ఆయన కుటుంబ సభ్యులు వెల్లడించారు. 1968 ఒలింపిక్స్‌లో గోల్డ్ మెడల్ గెలవడంతో పాటు రెండు సార్లు హెవీ వెయిట్ వరల్డ్ ఛాంపియన్‌గా నిలిచారు. తన కెరీర్లో 68 నాకౌట్లలో పాల్గొనగా ఐదింట్లో మాత్రమే ఓటమి పాలయ్యారు. 1997లో బాక్సింగ్‌కు రిటైర్మెంట్ ప్రకటించారు. ప్రముఖ బాక్సర్ మహ మ్మద్ అలీతో 1974లో జరిగిన పోరులో ఓటమి పాలయ్యారు. 1968 ఒలింపిక్స్‌లో గోల్డ్ మెడల్ గెలవడంతో పాటు రెండుసార్లు హెవీ వెయిల్ వరల్డ్ ఛాంపియన్‌గా నిలిచారు. 1990లలో బాక్సింగ్‌కు రిటై ర్మెంట్ ప్రకటించిన ఫోర్ మాన్.. తర్వాత వ్యాపార రంగంలోకి వెళ్లాడు. గృహెూ పకరణ ఉత్పత్తులను ప్రమోషన్ చేస్తూ, సాల్టన్ ఇంక్ నుండి ఎలక్ట్రిక్ గ్రిల్‌ను ప్రచారం చేయడంలో తన ప్రతిభను చూపించాడు. ఆయన జీవితం కేవలం బాక్సింగ్ ప్రపంచంలో మాత్రమే కాదు, వ్యాపార రంగంలో కూడా ప్రతిష్టాత్మకంగా నిలిచింది. జార్జ్ ఫోర్‌మాన్



అనేది కేవలం ఒక బాక్సింగ్ అగ్రగామి కాకుండా.. ఒక గొప్ప వ్యక్తి కూడా. ఆయన అందించిన స్ఫూర్తి, మానవతా సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయి.

# బెట్టింగ్ యాప్స్ కేసు ఒక్కొక్కరికీ చుక్కలు చూపిస్తున్న పోలీసులు

**సూర్యాపేట, నివాస్ న్యూస్ మార్చి 22**

సూర్యాపేటలో బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ కేసు నమోదు అయ్యింది. నూతనకల్ పోలీస్‌స్టేషన్‌లో యూట్యూబర్ ఇన్ఫ్లుయెన్సర్ భయ్యా సన్నీ యాదవ్‌పై కేసు నమోదు చేశారు పోలీసులు. సన్నీయాదవ్ విదేశాల్లో ఉన్నట్లు గుర్తించిన పోలీసులు.. లుక్‌ఔట్ సర్క్యూలర్ జారీ చేశారు. ఈనెల 5న సన్నీ యాదవ్‌పై బెట్టింగ్ యాప్ ప్రమోషన్‌పై సుమోటో కేసు నమోదు అయ్యింది. ఇప్పటికే కేసు నమోదు చేసిన పోలీసులు తాజాగా లుక్‌ఔట్ నోటీసులు జారీ చేశారు. త్వరలోనే అతడిని పట్టుకుంటామని సూర్యాపేట పోలీసులు చెబుతున్నారు. దేశ విదేశాల్లో బైక్‌పై రైడ్ చేస్తున్న సన్నీ యాదవ్.. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, సోషల్ మీడియా వేదికగా బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేశాడు. ఈ నేపథ్యంలోనే ఈనెల 5న నూతనకల్ పోలీస్‌స్టేసన్‌లో పోలీసులు కేసు నమోదు చేశారు. ఇప్పుడు లుక్‌ఔట్ నోటీసులు జారీ చేయడంతో ఎలాగైన సన్నీ యాదవ్‌ను విదేశాల నుంచి రప్పించి అరెస్ట్ చేయాలని పోలీసులు ప్రయత్నాలు చేస్తున్నారు. మరోవైపు సన్నీ యాదవ్ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. నూతనకల్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసులో ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని యూట్యూబర్ పిటిషన్ వేశారు. దీనిపై విచారించిన హైకోర్టు.. తదుపరి విచారణ ఈనెల 24కు వాయిదా వేసింది.

వరుస కేసులు..

ఇక.. బెట్టింగ్ యాప్ ప్రమోషన్స్ చేస్తున్న వారిపై రాష్ట్ర వ్యాప్తంగా పోలీసులు వరుసగా కేసులు నమోదు చేస్తున్నారు. హైదరాబాద్‌లోని నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్‌లో మైనంపల్లి హనుమంతరావు ఫిర్యాదు చేశారు. బెట్టింగ్ యాప్ ప్రమోట్ చేస్తున్న




వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. బెట్టింగ్ యాప్‌ల్లో బెట్టింగ్ చేసి డబ్బు పోగొట్టుకొని ఆత్మహత్యలు చేసుకుంటున్నారని మైనంపల్లి హనుమంతరావు ఫిర్యాదు చేశారు. అలాగే ఓయూలో బెట్టింగ్ యాప్ ప్రోత్సహిస్తున్న వారిపై జనసేన విద్యార్థి విభాగం ఫిర్యాదు చేసింది. బెట్టింగ్ యాప్‌లను ప్రోత్సహిస్తున్న జబర్దస్త్ వర్ష, హర్ష సాయిలపై జనసేన విద్యార్థి విభాగం అధ్యక్షుడు సంపత్ నాయక్ ఫిర్యాదు చేశారు. బెట్టింగ్ యాప్‌తో చావులకు కారణమైన వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని పిర్యాదులో తెలిపారు. సినీ నటుడు అలీ సతీమణి జూబెద, లాస్య యూట్యూబ్ ఛానెల్స్‌ను పరిశీలించి చర్యలు తీసుకోవాలని సంపత్ నాయక్ డిమాండ్ చేశారు..

# వాలీబాల్ టోర్నమెంట్ ను ఘనంగా ప్రారంభించిన చామకూర మల్లారెడ్డి







నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండల్ నాగారం మేడ్చల్ నియోజకవర్గం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని రాంపల్లిలో గండి అంజయ్య గౌడ్ ఆధ్వర్యంలో బీరప్ప టెంపుల్ వాలీబాల్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభమైంది. మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై టోర్నమెంట్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ క్రీడలు మానసిక, శారీరక ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో రాణించాలని ఆకాంక్షించారు. రాంపల్లిలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించడం పట్ల నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో నాగారం టిఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ తేళ్ల శ్రీధర్ మాజీ కౌన్సిలర్ అనంతరెడ్డి మాజీ కౌన్సిలర్ నాగేష్ గౌడ్ వర్కాల పెంటయ్య గౌడ్ స్థానిక ప్రజాప్రతినిధులు, క్రీడాకారులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. టోర్నమెంట్ ప్రారంభోత్సవం సందర్భంగా రాంపల్లి గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది.

# భద్రాచలం బ్రహ్మోత్సవాలకు మంత్రులకు ఆహ్వానం!

**హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 22**

భద్రాచలం బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ అధికారులు మంత్రులకు ఈరోజు ఆహ్వానం అందిం చారు. తెలంగాణలోని ప్రముఖ పుణ్య క్షేత్రమైన భద్రాచలం రాముల వారి సన్నిధిలో ప్రతీ ఏటా నిర్వహించే బ్రహ్మోత్సవాలు మరి కొద్ది రోజుల్లో ప్రారంభం కానున్నాయి. శ్రీరామనవమి సందర్భంగా వచ్చే నెల 6 నుంచి భద్రాద్రిలో సీతారాముల బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరగనున్నాయి. దీని కోసం అధికారులు అన్నీ ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే భద్రాద్రి బ్రహ్మోత్స వాలకు రావాలని అధికారులు పలువురు ప్రముఖులకు ఆహ్వానాలు అందిస్తున్నారు. ఈ నేపథ్యం లోనే శనివారం తెలంగాణ మంత్రులకు కూడా ఆహ్వానాలు అందించారు. భద్రాద్రి రాములవారి బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని మంత్రులు ఉత్త మ్ కుమార్ రెడ్డి జూపల్లి కృష్ణారావు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,తో పాటు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కు కూడా దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, భద్రాచలం ఈవో రమాదేవి ఆహ్వానం అందించారు. ఈ సందర్భంగా మంత్రు లకు ఆలయ పండితులు వేద ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలు సమర్పించారు. ఈ సందర్భంగా



మంత్రులు బ్రహ్మోత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని ఆలయ అధికారులకు సూచించారు. ఇక ఈ కార్యక్రమంలో భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్ కూడా పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన వంటకు సామాగ్రి సమకూర్చిన ప్రభుత్వం

అశ్వారావుపేట :**నివాస్ న్యూస్ ప్రతినిధి** తెలంగాణ ప్రభుత్వం పాఠశాల నిర్వహణను పటిష్టపరుస్తుంది. ఇప్పటికే అమ్మ ఆదర్శ పాఠశాలల చైర్మన్ లు గా ఎస్.హెచ్.జి (స్వయం సహాయ గ్రూపులు) సభ్యులను నియమించింది. ఈ క్రమంలో వంట నిర్వహణ సజావుగా సాగడానికి వంట సామాగ్రిని సైతం "హాక" (ది హైద్రాబాద్ అగ్రికల్చరల్ కో - ఆపరేటివ్ అసోసియేషన్ లిమిటెడ్) అనే ఏజెన్సీ ద్వారా సరఫరా చేసింది. ఈ పాత్రలను శనివారం ఎంఈఓ పొన్నగంటి ప్రసాదరావు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కు అందజేసారు. మండలంలో 88 పాఠశాలలో మధ్యాహ్న భోజనం పథకం అమలు అవుతుంది అని,అయితే 2021 - 2022 విద్యాసంవత్సరం నాడు ప్రభుత్వం అడిగిన సమాచారం మేరకు నేడు 64 పాఠశాలలకు వంట సామాగ్రి( పాత్రలు )సరఫరా చేసారని తెలిపారు.

# రైతుల బ్రతుకులను నాశనం చేసిన నకిలీ విత్తనం

## కేంద్ర ప్రభుత్వ తక్షణ చర్యలు అవసరం!

## ములుగు జిల్లా ప్రతినిధి చుంచు కుమార్ సీనియర్ జర్నలిస్ట్ (c.k)

హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చ్ 22

ములుగు జిల్లాలోని పరిస్తితి

నుగూర్, వెంకటాపురం, వాజేడు, కన్నా యి గూడెం, కొత్తగూడ, గూడూరు, మండలం ప్రాంతాల్లో రైతులకు నకిలీ మొక్క జొన్న విత్తనాలు సరఫరా చేయబడడంతో, దళారీలు మరియు అప్పుల భారంతో రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారు. నెల రోజులుగా ధరణుల వద్ద నిరాశ, నిస్పృహతో ఆత్మహత్యల వైపుకు మనోహరమవుతున్న పరిస్థితి, న్యాయం జరగక పోవడం వలన మరింత తీవ్రంగా మారింది.

నకిలీ విత్తనాల దోపిడీ – వ్యవస్థలో చీడపురుగులు

సరఫరాదారులు:

కంపెనీలు, దళారీలు మరియు గోడ వర్తి నరసింహ మూర్తి, ముదుంబా శ్రీనివాస్ తదితరులు నకిలీ విత్తనాల సరఫరా ద్వారా రైతుల నష్టాన్ని గణనీయంగా పెంచుతున్నారు.

నష్ట పరిహారం డిమాండ్:

ప్రతి ఎకరాకు 10 లక్షలు రూపాయలు మరియు మరణించిన కుటుంబాలకు ఒక్కొక్కరికి కోటి రూపాయల నష్ట పరిహారం చెల్లించాల్సిన అభ్యర్థనలు వెల్లువెత్తుతున్నాయి.

నిరంతర ఆలస్యం:

నిరంతర కాలయాపన, అధికారుల అలసత్వం వలన న్యాయ చర్యలు జరగకపోవడం, రైతుల ప్రాణాల నాశనానికి దారితీస్తోంది.

పిట్టా శ్రీనివాసరెడ్డి వ్యాఖ్యలు – న్యాయవంతుల బాధ్యతా నిర్లక్ష్యం

సుప్రీం కోర్టు న్యాయవాది పిట్టా శ్రీనివాసరెడ్డి, ఈ విషయంలో తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నారు. ఆయన పేర్కొంటున్న ముఖ్యాంశాలు:

పీడీ యాక్ట్ కేసులు:

కంపెనీలు, దళారీలు మరియు నకిలీ విత్తనాల సరఫరాదారులపై పీడీ యాక్ట్ కేసులు నమోదు చేసి, బాధితులకు నష్ట పరిహారం అందించాలనే అవసరం.

ప్రభుత్వ నిర్లక్ష్యం:

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే జాగ్రత్తలు తీసుకోకుండా ఉండటం రైతుల ప్రాణాల నాశనానికి కారణమవుతున్నట్లు విమర్శించారు.

ప్రధాని నరేంద్ర మోడీ కి వినతి పత్రాల ద్వారా రైతుల పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, తక్షణ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

రైతుల పీడ – ఆత్మహత్యలకు దారి

నకిలీ విత్తనాలు తిన్న తర్వాత, ఆర్థిక భారంతో నిరాశ పట్టిన రైతులు చివరికి ఆత్మహత్యల వైపుకు పట్టబడుతున్నారు. నిరంతర ధరణులు, ధర్నాల నిర్వహణ ద్వారా రైతుల నిరాశ మరింత పెరిగి, బాధితుల సంఖ్యలో అదనపు పెరుగుదల చోటుచేసుకుంటోంది. వ్యవస్థలోని మోసం నిరోధక చర్యలు తీసుకోవడంలో లోపం పేదల బాధను మరింత విస్తరింపజేస్తోంది.

శ్రీ శ్రీ వేమన పద్యాల ఆవేదన

రైతుల పరిస్థితిని మరింత స్పష్టంగా వ్యక్తం చేసేందుకు, శ్రీ శ్రీ వేమన స్వరాలలోని పద్యాలు మనస్సును కలవరపరుస్తాయి:

"మనిషి విలువ పోయె వేళ, పేదల రక్తమంటే జలధిబీ నిద్రపోతున్న ప్రభుత్వ బోధ, ప్రాణాల నాశనమే నిజం."

ఈ పద్యాలు రైతుల తీవ్ర బాధను, ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని, మరియు వ్యవస్థలో జరుగుతున్న నకిలీ విత్తనాల మోసాన్ని ప్రతిబింబిస్తున్నాయి.

ప్రజాస్వామ్య రాజ్యం లేదా దోపిడీ రాజ్యం?

ఈ తరుణంలో, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు, మేధావులు, కుల సంఘాలు మరియు జర్నలిస్టులు ఒకటిగా ప్రశ్నిస్తున్నాయి:

రైతు రాజ్యం:

రైతులపై ప్రభుత్వ చర్యల లోపం, ఆర్థిక-న్యాయ వ్యవస్థల నిర్లక్ష్యం ప్రజాస్వామ్య విలువలను అవహేళన చేస్తున్నాయా?

దోపిడీ రాజ్యం:

దళారీలు, కంపెనీలు మరియు మోసగాళ్లు వ్యవస్థలో ఏమీ చేయకుండానే రైతుల పీడను మరింత తీవ్రతరంగా కొనసాగిస్తుంటే, ఇది నిజంగా ప్రజాస్వామ్య రాజ్యం లేదా దోపిడీ రాజ్యమా?

నకిలీ విత్తనాల సరఫరా

: ములుగు జిల్లాలో రైతులను నష్టపరచడంతో, వారి జీవితాలకు భయంకరమైన పరిణామాన్ని కలిగిస్తోంది.

ఆర్థిక భారంతో ఆత్మహత్య:



అప్పుల భారంతో నిరాశ పట్టిన రైతులు, చివరికి ఆత్మహత్యల వైపుకు మలుపు పడుతున్నారు.

న్యాయ చర్యల లోపం:

కేసులు నమోదు చేసినప్పటికీ సరైన విచారణ జరగకపోవడం రైతుల నష్టాన్ని మరింత పెంచుతోంది.

ప్రభుత్వ నిర్లక్ష్యం:

ఇప్పటివరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరియు ప్రజాపాలన వ్యవస్థ నుండి ఎటువంటి స్పందన రాకపోవడం, ప్రజాస్వామ్య విలువలను ప్రశ్నించాల్సిన పరిస్థితిగా మారింది.

వ్యవస్థ మార్పుకు సమయం ఇదే!

లరైతుల ప్రాణాలను కాపాడేందుకు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, న్యాయవర్గం మరియు పౌర సమాజం కలిసి, నకిలీ మొక్క జొన్న విత్తనాల సరఫరా ద్వారా ఏర్పడిన నష్టాన్ని నిరోధించి, బాధిత రైతులకు న్యాయం అందించే విధంగా శక్తివంతమైన చర్యలు తీసుకోవాలి.

పీడీ యాక్ట్ కేసులు: కంపెనీలు, దళారీలు మరియు మోసగాళ్లపై కేసులు నమోదు చేయాల్సిన అవసరం.

ప్రధాని నరేంద్ర మోడీ కి రైతు రాజ్యం, రైతుల పీడ మరియు ప్రభుత్వ నిర్లక్ష్యంపై తక్షణ చర్యలు తీసుకోవాలని వినతి సమర్పించబడింది.

ఈ చర్యలతోనే, రైతుల హక్కులను రక్షిస్తూ, దేశంలో నిజమైన ప్రజాస్వామ్య విలువలు నిలబెట్టుకోవచ్చును.

రైతు సంఘాలు, విద్యార్థి సంఘాలు, కుల సంఘాలు, జర్నలిస్టులుall together should awaken the conscience of our society and demand a just system that safeguards the lives and livelihoods of our farmers.

ఈ తరుణంలో, వ్యవస్థలో జరుగుతున్న మోసాన్ని, రైతుల ప్రాణాల నాశనాన్ని కళ్లకు అద్దినట్టు స్పష్టతతో చూపించి, ప్రభుత్వ, న్యాయవర్గం మరియు ప్రజాస్వామ్య సమాజం కలిసి ఒక సమగ్ర, ఖచ్చితమైన చర్య తీసుకోవాల్సిన అవసరం ఏదో నిర్దేశించుకోవాలి. రైతుల సమస్యలువాటిలో నకిలీ విత్తనాల దోపిడీ, ఆర్థిక భారంతో ఆత్మహత్యలకు దారి, న్యాయ చర్యల లోపయిమనం తప్పక పరిష్కరించాల్సిన ముఖ్య అంశాలు. ఈ చర్యలు తీసుకునే సమయమే, మన దేశం నిజమైన ప్రజాస్వామ్య రాజ్యంగా నిలబడటానికి మలుపు తిప్పే సమయం.

# ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంబలి పంపిణీ కార్యక్రమం విజయవంతం







నివాస్ న్యూస్ సంగారెడ్డి జిల్లా, నారాయణఖేడ్ నియోజకవర్గం, మనూరు మండలంలోని డోవూరు లొంగ హనుమాన్ మందిరం వద్ద ఈరోజు ఫౌండేషన్ చైర్మన్ గుల్లపు మచ్చేందర్ సూచన మేరకు ఏర్పాటు చేసిన అంబలి పంపిణీ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. భక్తులకు సేవలు అందించడమే లక్ష్యంగా ఫౌండేషన్ ప్రతినిధులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ మారుతి రావు, తులసి రామ్, విట్టల్ రెడ్డి, ప్రతినిధులు పరశురాం రెడ్డి, శ్రీనివాస్ సాగర్, తుకారం, ఇతర గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొని భక్తులకు అంబలి పంపిణీ చేశారు. సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి మేలు చేయడంఫౌండేషన్ ప్రధాన లక్ష్యమని ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి మరిన్ని కార్యక్రమాలను చేపడతామని వారు వెల్లడించారు

# ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ శ్రేణులు





నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మేడ్చల్ జిల్లా : నాగారం మున్సిపాలిటీ పరిధిలో రాంపల్లి చౌరస్తా నుండి దమ్మాయిగూడ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బిసి రిజర్వేషన్ బిల్లు, ఎస్సీ వర్గీకరణ చట్టబద్రత కల్పించిన సందర్భంగా, విజయోత్సవ ర్యాలీ నిర్వహించరు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, ర్యాలీలో పాల్గొని రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కీసర మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అసలు వైద్యం ఏదీ..?

## ప్రైవేట్ ఆసుపత్రుల దోపిడీపై ప్రభుత్వ నియంత్రణ ఎక్కడ .?

గుంటూరు ప్రతినిధి నివాస్ న్యూస్ మార్చ్ 22: వైద్య సేవల పేరుతో లాభవలెనే వ్యాపారం గుంటూరులోని రమేష్ హాస్పిటల్ సహా అనేక కార్పొరేట్ ఆసుపత్రులు, చిన్న ఆరోగ్య సమస్యకు కూడా లక్షల రూపాయల బిల్లుల పెటకట్టుగా మారాయి. ఆసుపత్రులు నిర్లక్ష్య వైద్య సేవల పేరుతో, అవసరం లేని స్కానింగ్‌లు, టెస్టులు, ఐసీయూ చికిత్సలను ఎంచుకుంటూ, పేదల రక్తాన్ని దోచుకుంటున్నాయి.

ప్రాణాలకు భరోసా కాని లక్షల బిల్లులు

గత నెలలో ఓ చిన్నారి చికిత్సకు కుటుంబం 15 రోజుల చికిత్సకు ?21 లక్షల బిల్లుతో ఉక్కిరిబిక్కిరి అయింది. నిరంతరం పెరుగుతున్న బిల్లుల వలన, బాధితులు తమ ప్రాణాల కొరకు వేసిన ధనం, అసలు సరైన వైద్యం అందించకుండా వసూలు అవడంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రైవేటు ఆసుపత్రుల వ్యాపార మాదిరి – ప్రభుత్వ నిర్లక్ష్యం

ప్రైవేట్ ఆసుపత్రుల దోపిడీ పై వైద్య అధికారులు, సంబంధిత ప్రభుత్వ యంత్రాంగం ఏమీ చేయకపోవడం, వైద్య రంగంలో అజ్ఞానం, అశ్రద్ధను ప్రతిబింబిస్తోంది.

మల్టీ స్పెషాలిటీ, సూపర్ స్పెషాలిటీ పేరిట అర్హతలేని వైద్యులు కూడా పని చేస్తున్న పరిస్థితి,

అనవసర పరీక్షల పేరుతో లక్షలు వసూలు చేయడం,

ప్రభుత్వ నియంత్రణ లోపం – ఇవన్నీ ఈ వ్యవస్థలో ప్రధాన అంశాలుగా నిలుస్తున్నాయి.

బాధితుల తీవ్ర ఆవేదన – 'ప్రాణాల వామ్మీ'

రమేష్ హాస్పిటల్‌లో చికిత్స పొందిన బాధితులు ఆసుపత్రి యాజమాన్యంపై తీవ్ర ఆరోపణలు చేస్తున్నప్పటికీ, "ఇష్టం వచ్చిన ఫీజులు వసూలు చేస్తాం, మీకు తోచిన చోట చెప్పుకోండి" అన్న ఆమోదయోగ్య ధోరణితో మాట్లాడినట్లు తెలిపారు. ఈ వ్యవస్థలో, ఒక చిన్నారి ప్రాణం కోసం కుటుంబం 21 లక్షల బిల్లులు చెల్లించాల్సిన పరిస్థితి, వైద్య సేవలను పూర్తిగా వ్యాపారంగా మార్చిన నరకదర్శిని వాస్తవాన్ని ప్రతిబింబిస్తోంది.

సమాజం, విద్యార్థి సంఘాలు, మేధావులు – ప్రశ్నించాల్సిన సమయం





ప్రైవేట్ ఆసుపత్రుల దోపిడీని అరికట్టే విధంగా కఠిన నియంత్రణ, విచారణ జరపించాల్సిన అవసరం ఉందని నిపుణులు, విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాలు కలిసి డిమాండ్ చేస్తున్నారు. పేదల రక్తాన్ని, ప్రాణాలను వసూలు చేసే ఈ దోపిడీని ఆపడానికి ప్రభుత్వం వెంటనే, నిర్లక్ష్య వైద్య విధానాలపై చర్యలు తీసుకోవాలని, పేద ప్రజల హక్కుల రక్షణకు సంభందించిన చట్టాలను అమలు చేయాలని కొద్దీ వేడుకుంటున్నారు.

ముగింపు – సమాజం మనస్సాక్షిగా నిలబడాల్సిన సమయం

వైద్య రంగం లాభం కోసం కాకుండా ప్రజాసేవకు ఉద్దేశించబడాలి. వైద్య సేవలపై కఠిన నియంత్రణ లేకపోతే, ప్రతి సామాన్యులకు రోగం వస్తే లక్షల రూపాయల బిల్లులు చెల్లించాల్సి వచ్చే ప్రమాదం మరింత విస్తరిస్తుంది. ఈ పరిస్థితిని మారుస్తూ, పేదల ప్రాణాలను రక్షించే విధంగా, ప్రభుత్వ మరియు సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలి. ఈ విధమైన దోపిడీ వ్యవస్థను ఆపడానికి, సమాజం, మీడియా, విద్యార్థి సంఘాలు, మేధావులు ఒక శక్తివంతమైన వాణిజ్య క్షమతగా నిలబడాలి. వైద్య సేవలను పేదల హక్కులుగా, ప్రాణాల వామ్మీగా మార్చే ఈ వ్యాపార దోపిడీని నిలిపివేసి, నిజమైన ప్రజాసేవ వైద్యం అందించే మార్గాలను ప్రవేశపెట్టే అవకాశం ఇప్పుడు మన చేతుల్లో ఉంది.

# విశాఖ బీచ్‌లో తవ్వేకొద్దీ వి.సా.రెడ్డి ఘోరాలే!



ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చి 22

విశాఖ బీచ్ ను కబ్జా చేసి..భారీ బీచ్ రిసార్టును కట్టాలనుకున్న విజయసాయిరెడ్డి నిర్వాకం సాక్ష్యాలతో వెలుగులోకి వస్తోంది. ఆయన కుమార్తె నేహారెడ్డి పేరుతో ఓ హోటల్ కట్టాలని ఆయన డిసైడ్ అయ్యారు. ఆ ప్రకారం వైసీపీ హయాంలోనే బీచ్ ను కబ్జా చేశారు. ఎప్పుడు వేశారో తెలియదు కానీ బీచ్ లో గోడలు కట్టేందుకు ఎనిమిది నుంచి పది అడుగుల లోతున కాంక్రీట్ గోడలు కట్టేశారు. హైకోర్టు ఆదేశాలతో వాటిని పెకిలిస్తున్న అధికారులకు చుక్కలు కనిపిస్తున్నాయి. ఇంత లోతుగా ఎప్పుడు తవ్వి కాంక్రీట్ పోశారో వారికే అర్థం కాలేదు. బీచ్‌లో చేస్తున్న అక్రమాలపై హైకోర్టు సీరియస్ గా స్పందించింది. తవ్వే ఖర్చు కూడా ఆ కట్టడాలు నిర్మించిన నేహారెడ్డి నుంచే వసూలు చేయాలని ఆదేశించింది. అంతే కాదు వాటిని తొలగించి నివేదిక సమర్పించాలని ఆదేశించింది. అందుకే చాలా వేగంగా వాటిని తొలగిస్తున్నారు. అన్ని అనుమతులతోనే సీఆర్‌జెడ్-2 ప్రాంతంలో నిర్మాణాలు చేపట్టామని నేహారెడ్డి వాదించారు. జనసేన నేత కార్పొరేటర్ పీఎల్‌వీఎన్ మూర్తి యాదవ్ ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలుపై హైకోర్టు విచారణ జరుపుతోంది. నిర్మాణానికి వినియోగిస్తున్న భారీ యంత్రాలను సీజ్ చేయాలని గత సెప్టెంబర్ లోనే ఆదేశించారు. హైకోర్టు కూడా స్టే ఇవ్వలేదు. వారు నిబంధనలు ఉల్లఘించి బీచ్ లో నిర్మాణాలు చేస్తున్నది నిజమని తేలడంతో పూర్తి స్థాయిలో తొలగించాలని ఆదేశించారు. ఆ మేరకు స్టేటస్ రిపోర్టు కూడా సమర్పించాలని ఆదేశించారు దీంతో విశాఖ తీరంలో లోతుగా తవ్వి కాంక్రీట్ పునాదుల్ని తొలగిస్తున్నారు.

# ఏ-2 సునీల్ యాదవ్‌కూ ప్రాణభయమే



ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చి 22

వైఎస్ వివేకా హత్య కేసులో సాక్షులుగా ఉన్న వారికే కాదు నిందితులుగా ఉన్న వారికి కూడా ప్రాణభయం వెంటాడుతోంది. వివేకాను గొడ్డలితో నరికిన వ్యక్తిగా సీబీఐ చార్జిషీట్‌లో పేర్కొన్న సునీల్ యాదవ్ కడప ఎస్పీని కలిసి తనను వైసీపీ వాళ్ల బెదిరిస్తున్నారని రక్షణ కల్పించాలని కోరారు. సునీల్ యాదవ్ బెయిల్ మీద బయటకు వచ్చిన తర్వాత వైసీపీ క్యాంప్ కు వ్యతిరేకంగా మాట్లాడుతున్నారు. వివేకా హత్య వెనుక ఉన్నది అందరూ చెప్పుకుంటున్న వాళ్లే అన్నట్లుగా మాట్లాడుతున్నారు. కొన్ని మీడియా చానళ్లకు ఇంటర్వ్యూలు కూడా ఇచ్చారు. దస్తగిరి తరహాలో సునీల్ మాట్లాడుతూండటం సంచలనంగా మారింది. ఈ క్రమంలో ఆయనకూ బెదిరింపులు వస్తున్నాయని ఎస్పీకి ఫిర్యాదు చేశారు. ఇప్పటికే సునీల్ యాదవ్ ఇంటి పోలీసులు పికెటింగ్ ఏర్పాటు చేశారు. రక్షణ కల్పించే అంశాన్ని పరిశీలిస్తున్నారు. మరో వైపు హత్య అనే సినిమాపై కూడా ఎస్పీకి సునీల్ యాదవ్ ఫిర్యాదు చేశారు. ఇందులో తన తల్లిని అసభ్యంగా..క్రూరంగా చూపించారని.. మండిపడ్డారు. ఈ సినిమాను తీయించింది వైసీపీ నేతలేనని.. హత్యలో ఎనిమిది మంది పాల్గొంటే.. నలుగురే పాల్గొన్నట్లుగా చూపించారన్నారు. ఈ సినిమాను నిలిపివేయించాలని.. చర్యలు తీసుకోవాలని కోరారు. ఇప్పటికే అప్రూవర్ గా మారిన దస్తగిరి ప్రాణ భయం ఉందని చెప్పడంతో ఆయనకు భద్రత పెంచారు. వరుసగా సాక్షులు మరణిస్తూండటం.. మరో వైపు కేసు విచారణ ముందుకు సాగకపోవడంతో సాక్షులు, పాత్రధారులైన నిందితులు భయపడుతున్నారు. అసలు సూత్రధారులు సాక్ష్యాల్లేకుండా చేసేందుకు ఏం చేసేందుకైనా వెనుకాడరని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# బీజేపీ కొత్త అధ్యక్షుడి నియామకంపై సంచలన వ్యాఖ్యలు చేసిన రాజాసింగ్

హైదరాబాద్ నివాస్ న్యూస్

మార్చి 22 తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిని స్టేట్ కమిటీ డిసైడ్ చేస్తే రబ్బర్ స్టాంప్‌గా ఉంటాడు సెంట్రల్ కమిటీ తెలంగాణ బీజేపీ అధ్యక్షుని డిసైడ్ చేస్తే బాగుంటుంది గతంలో ఎవరు అధ్యక్షుడు అయితే వారు గ్రూప్ తయారు చేసుకొని పార్టీకి నష్టం చేశారు గతంలో బీజేపీ అధ్యక్షులు కార్యకర్తల్ని, సీనియర్ నాయకులను తొక్కేశారు బీజేపీ కొత్త అధ్యక్షుడు సీక్రెట్ మీటింగులు, ముఖ్యమంత్రితో బ్యాక్ డోర్ మీటింగులు పెట్టకూడదు – రాజాసింగ్



## గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో నిర్వహిస్తున్న వివిధ సర్వేలకు నిర్ణీత వ్యవధిలో పూర్తి చేయాలి.

### - జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.




భీమవరం నివాస్ న్యూస్ ప్రతినిధి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జిల్లాలోని మండల అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్లతో వర్క్ ఫ్రం హెూం, మిస్సింగ్ సిటిజన్స్, ఎన్ పిసిఐ, ఈ కేవైసీ, పిల్లల ఆధార్ నమోదు, జియో ట్యాగింగ్, అంశాలపై మండల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో కొన్ని అంశాలలో ముందు వరుసలో ఉన్నామని, మరి కొన్ని అంశాలలో దిగు స్థాయిలో ఉన్నామన్నారు. సంబంధించిన పెండింగ్ ఫైల్స్ ను సత్వరమే పరిష్కరించాలన్నారు. పెండింగ్ ఫైల్స్ పరిష్కారానికి మున్సిపల్ కమిషనర్ లు, ఎంపీడోలు ప్రతిరోజు సమీక్షించాలన్నారు. ముఖ్యంగా జిల్లాలో ఇంకను 10,748 వేల మంది పిల్లలు ఆధార్ నమోదు కాలేదని సత్వరమే ఆధార్ నమోదు ప్రక్రియపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. వర్క్ ఫ్రం హెూం సర్వే పురోగతి చాలా తక్కువ ఉందని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. మిస్సింగ్ సిటిజన్స్ డేటాలో 16,984 మంది వివరాలను తెలుసుకొని సాధ్యమైనంత వరకు నమోదు చేయాలని తెలిపారు. అలాగే ఆంధ్రప్రదేశ్ వెలుపల నివసిస్తున్న 58,062 మంది డేటాను సేకరించాలన్నారు. ప్రభుత్వ పథకాలు పొందుచున్న లబ్ధిదారుల అకౌంట్లను ఎన్ పిసిఐ బ్యాంకు లింకేజి ఇంకా పూర్తి చేయవలసిన 2,02,954 అక్కౌంట్ ల అనుసంధానాన్ని త్వరగా పూర్తి చేయాలన్నారు. అసంఘటిత కార్మికులకు ప్రయోజనాలను కల్పించేందుకు ఈశ్రమ పోర్టల్ నందు నూరు శాతం కార్మికుల నమోదును పూర్తి చేయాలన్నారు.

## ప్రతి మండల కేంద్రంలోనూ చలివేంద్రం ఏర్పాటు చేయాలి.

### ఎండ తీవ్రత నుండి ప్రజలకు రక్షణ కల్పించేందుకు మందస్తు చర్యలను గూగుల్ మీట్ లో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.



భీమవరం: నివాస్ న్యూస్ ప్రతినిధి జిల్లాలో పగటి ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో ఎండ తీవ్రత నుండి ప్రజలకు రక్షణ కల్పించేందుకు మందస్తు చర్యలను చేపట్టాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులను ఆదేశించారులి. శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి రోజురోజుకీ పెరుగుతున్న ఎండ తీవ్రత నుండి రక్షణ పొందేందుకు తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలపై గూగుల్ మీట్ ద్వారా వివిధ శాఖల జిల్లా అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ఎండల తీవ్రత పెరుగుతున్న తరుణంలో ప్రతి మండల కేంద్రంలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పట్టణ ప్రాంతాలలో అధికంగా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. బస్టాండ్, రైల్వే స్టేషన్లు, ఆటో స్టాండ్లు, పబ్లిక్ ప్రాంతాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. బస్ స్టాప్, పబ్లిక్ ప్రాంతాలలో నీడ ఉండేలా పందిరి వంటివి ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఉపాధి హామీ పథకం పనులు జరిగే ప్రాంతాలలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తాగునీరు, షామ్యానాలు వంటివి ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఉదయం 12 గంటల నుంచి సాయంత్రం మూడు గంటల మధ్య ఎవరు ఎండలో తిరగరాదన్నారు. అత్యవసర పరిస్థితుల్లో బయటకు వెళ్లాల్సి వస్తే గొడుగులు వినియోగించాలన్నారు. వదులుగా ఉండే కాటన్ దుస్తులను ధరించాలన్నారు. వడదెబ్బ తగిలిన వారికి తక్షణమే గ్లూకోజ్ వంటివి ఇవ్వాలని, తడిగుడ్డతో వళ్ళు తుడవాలని, తదుపరి పండ్ల రసాలు, మజ్జిగ వంటి పదార్థాలు అందజేయాలన్నారు. ఈ విషయాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా ఆస్పత్రిలో ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, ఫ్లూయడ్స్ సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. వడదెబ్బ తగిలిన వారికి తక్షణమే వైద్యం అందించేలా వైద్యాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. వేసవిలో ద్రవపదార్థాలు అధికంగా తీసుకోవాలనే విషయాలను ఆరోగ్య కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అధికారులంతా సమన్వయంతో పనిచేయాల్సి ఉందని పలు సూచనలు చేశారు. ఈ గూగుల్ మీట్ లో జిల్లా రెవిన్యూ అధికారి మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛమైన త్రాగునీరు రెండుపూటలూ పుష్కలంగా ప్రతి కుటుంబానికి అందించుటయే ఎన్డీఏ కూటమి లక్ష్యం.

### అందరికీ సురక్షితమైన త్రాగునీరు అందినప్పుడే అభివృద్ధి సాధ్యం.

### లంకలకోడేరు గ్రామంలో మంచినీటి పథకాలకు రూ 2.50 కోట్లు అభివృద్ధి పనులకు శ్రీకారం.

### రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు ...



పాలకొల్లు/ భీమవరం నివాస్ న్యూస్ ప్రతినిధి . గత ప్రభుత్వం త్రాగునీటి వ్యవస్థలను భ్రష్టు పట్టించాయని,ఎన్డీఏ ప్రభుత్వం మంచినీటి పథకాలకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని మంత్రి రామానాయుడు అన్నారు. శుక్రవారం పాలకొల్లు మండలం లంకలకోడేరు,చినపేటలో రూ 2.50 కోట్లతో మంచినీటి పథకాలకు భూమిపూజలు, శిలాఫలకాన్ని మంత్రి రామానాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం జలజీవన్ మిషన్ కు ప్రభుత్వం వాటా చెల్లించక లేకపోవుట వలన రాష్ట్రంలో మంచినీటి పథకాలకు నిధులు లేక రక్షిత మంచినీటిని ప్రజలకు అందించ లేకపోయారన్నారు.2013 నారా చంద్రబాబు నాయుడు పాదయాత్రలో రాత్రి 11 గంటలకు లంకలకోడేరు చెరువును ఫ్లాడ్ లైట్లతో చూపించడం జరిగింది అన్నారు.12 అడుగుల లోతున కిక్కిస పేరుకు పోయిందని, సుమారు 20 గ్రామాలకు మంచినీటి సరఫరా అవుతుందని తెలియ జేశామన్నారు.2014 లో 2.50 కోట్లతో మంచినీటి పథకాలకు అభివృద్ధి చేశామన్నారు. కొంతకాలం తర్వాత మెయింటెన్స్ లేక నిధులు లేక 20 గ్రామాలు సరఫరా అటు నుంచి కనీసం లంకలకోడేరు గ్రామానికి మంచినీటినికి ఇబ్బందులు వచ్చాయన్నారు. గత ప్రభుత్వంలో కుళాయి నీళ్లు మొక్కలకు, కల్లాపుకు పనికి వచ్చేవని,అన్నం వద్దుకోవడానికి వాడితే బియ్యం రంగు మారేదని అన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జలజీవన్ మిషన్ కు పూర్వ వైభవం తీసుకువచ్చి రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి స్వచ్ఛమైన త్రాగునీటిని రెండు పుటలూ పుష్కలంగా అందిస్తామన్నారు.రాష్ట్రం రూ 14 లక్షల కోట్లు లోటు బడ్జెట్ ఉన్నను, అసలు, వడ్డీలు కడుతూ పేదవారి మీద భారం పడకుండా అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు.ఒకేసారి పెంచిన పెన్షన్లు పంపిణీ,అన్నా క్యాంటీన్లు, దీపం-2 పథకం ద్వారా మహిళలకు మూడు గ్యాసు సిలిండర్లను పంపిణీ చేస్తున్నామన్నారు. మే నాటికి అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు రూ 20 వేల రూపాయల ఆర్థిక సాయం, వచ్చే విద్యా సంవత్సరం లోపుగా తల్లికి వందనం ద్వారా ఒక్కొక్కరికి రూ 15 వేలు చొప్పున అమలు చేస్తామన్నారు. విద్యా సంవత్సరంలోపుగా 16500 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తామని, విద్యా,వైద్యానికి అత్యంత ప్రాధాన్యతను, రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని మంత్రి రామానాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టరు జి.గీతాబాయి,తహశీల్దారు వై.దుర్గాకిశోర్,యంపిడివో యన్.యన్.ఉమామహేశ్వర రావు,డిఇ పి.శ్రీనివాస రావు, ఈవోపిఆర్డి టి.మూర్తిబాబు, జడ్పిటిసి సభ్యులు నడపన గోవిందరాజుల నాయుడు, యంపిపి చిట్టూరి కనకలక్ష్మి, గ్రామ సర్పంచి చొప్పల రజని, నాయకులు కోడి విజయ భాస్కర్,ఉన్నమట్ల కబర్ధి, పాముల రజనీకుమార్, గొట్టుముక్కల సూర్య నారాయణ రాజు, పెనుమత్స రామబద్ధిరాజు,అందే కోటివీరభద్ర రావు,నల్లమోతు సత్య వరప్రసాదు,తాళ్ళూరి విజయలక్ష్మి,తాళ్ళూరి ప్రకాశరావు,టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీనూకాంబికా కొత్తపూలు ఉత్సవాలు



ఆలమూరు (కోనసీమ) :నివాస్ న్యూస్ ప్రతినిధి మండలంలోని చింతలూరులో వేంచేసియున్న శ్రీనూకాంబికా అమ్మవారి జాతర, తీర్థ మహౌత్సవాలను పురస్కరించుకుని నిర్వహించిన కొత్తపూలు ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. దేవదాయ, ధర్మాదాయశాఖ ఈఓ ఉండవల్లి వీర్రాజు చౌదరి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ఉత్సవాలకు విశేష ఆదరణ లభిస్తుంది. స్థానిక అమ్మవారి ఆలయంలో మన్యసీమ నుంచి తీసుకువచ్చిన మోదుగుపూలను పెద్దగరగకు అలంకరించి నాలుగవ విడత కొత్తపూల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. చర్మ వాయిద్యాల దరువుకు అనుగుణంగా ఆలయ ఆసాధుల కళాకారుల బఅంద సభ్యులు అత్యధిక గరగలను నెత్తిన ధరించి చేసిన గరగ నఅత్యాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. చిన్నారులు చేసిన గరగ నఅత్యాలు భక్తులను అలరించాయి. పరిసర గ్రామాలనుంచి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి కొత్తపూల ఉత్సవాలను తిలకించారు.

## ఏపీ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ సతీమణి షహనాజ్ గారి కోసం హాదియా



మాచవరంనివాస్ న్యూస్ ప్రతినిధి రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ సతీమణి షహనాజ్ కోసం మాచవరం మదర్సాలో గురజాల నియోజకవర్గం మైనార్టీ అధ్యక్షులు ఆఫీస్ అబ్దుల్లా ఆధ్వర్యంలో దువ్వా కార్యక్రమం నిర్వహించారు పవిత్ర రంజాన్ మాసంలో స్వర్గీయులు అయిన ఆమెకు జన్మదిన స్థానం ప్రసాదించాలని ఆమె ఆత్మకు శాంతి కలగాలని అల్లాని ప్రార్థించారు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ అధ్యక్షులు అమీర్ ఆలీ, ఖాసీం, మాబు, హసన్ అలీ, అబ్దుల్ సైదా వలి తదితరులు పాల్గొన్నారు

## మాచవరంలో హిందీ పరీక్షకు 11 మంది గైర్ హాజరు. ఎంఈఓ శ్రీధర్



మాచవరం నివాస్ న్యూస్ ప్రతినిధి మాచవరం మండలంలో శుక్రవారం నిర్వహించిన పదో తరగతి హిందీ పరీక్షకు 11 మంది విద్యార్థులు గైరహాజరయ్యారని మండల విద్యాశాఖ అధికారి శ్రీధర్ తెలిపారు మాచవరం జిల్లా పరిషత్ హై స్కూల్లో243 మంది విద్యార్థులకు గాను 233 మంది హాజరై 10 మంది విద్యార్థులు గైర్ హాజరయ్యారు జీకే పబ్లిక్ స్కూల్లో231 మంది విద్యార్థులకు గాను 230 మంది హాజరై ఒక్కరు గైర్హాజరయ్యారు అన్నారు మొత్తం 98% హాజర నమోదయిందని ఎంఈఓ శ్రీధర్ తెలిపారు పరీక్షలు ప్రశాంత వాతావరణంలో కొనసాగుతున్న అన్నారు పరీక్షా కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు పాటు వైద్య సేవ కొరియర్ కల్పిస్తున్నామన్నారు

## మాచవరంలో మార్చిలోనే ఎండలుమండిపోతున్నాయి



మాచవరం నివాస్ న్యూస్ ప్రతినిధి మాచవరం మండలంలో మార్చి నెల మొదటిలోనే ఎండ వేడిమి తో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు ఉదయం 10 గంటలు దాటిందంటే భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు ఎండకు తోడు వేడి గాలులు వేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు మార్చి లోనే ఇలా ఉంటే ఇంకా ఏప్రిల్ మే జూన్ మాసాల్లో మునుపెన్నడూ లేనివిధంగా 42 డిగ్రీల సెంటిగ్రేడ్ ఉష్ణోగ్రత నమోదయితుందని ఇప్పటికే వాతావరణ శాఖ హెచ్చరించింది ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బయటకు వచ్చేటప్పుడు తప్పనిసరిగా వాటర్ బాటిల్ గొడుగులు ఉపయోగించుకోవాలన్నారు అవసరం ఉంటేనే బయటకు రావాలన్నారు

## మార్చి నెల ఆఖరి కల్లా నూటికి నూరు శాతం ఇంటి పన్ను వసూలు చేయాలి. ఈవోపీఆర్డి వెంగళరావు



మాచవరం నివాస్ న్యూస్ ప్రతినిధి మార్చి నెలాఖరుకల్లా అన్ని గ్రామాల్లో నూటికి నూరు శాతం ఇంటి పన్ను వసూళ్లు చేయాలని ఈవోపీఆర్డి వెంగళరావు కోరారు శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గతంలో పెండింగ్లో ఉన్న ఇంటి పన్నులు కూడా త్వరగా చెల్లించాలన్నారు ఇంటి పన్ను చెల్లించడం వల్ల ఈ డబ్బుతో ఆయా గ్రామాల్లోని అభివృద్ధి పనులు చేపడతామన్నారు ఈనెల 30వ తేదీ కల్లా అన్ని గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు పూర్తిస్థాయిలో ఇంటి పన్ను వసూలు చేసి ట్రెజరీలో ఆ డబ్బులు జమ చేయాలన్నారు ప్రతి సంవత్సరం నూటికి నూరు శాతం ఇంటి పన్నులు వసూలు చేస్తున్నామన్నారు

## విలేజ్ హెల్త్ క్లినిక్‌కు ఫర్నిచర్

తగరపువలస :నివాస్ న్యూస్ ప్రతినిధి మండలంలోని టి నగరపాలెం విలేజ్ హెల్త్ క్లినిక్‌కు రూ. 95 వేల సిఎస్ఆర్ నిధులతో ఫర్నిచర్‌ను శుక్రవారం చిప్పాడ దివీస్ సంస్థ సమకూర్చింది. ఔషధాలు భద్రపరిచే బీరువా, రోగులు కూర్చునేందుకు మూడు సీట్ల కుర్చీలు, ఐరన్‌బెడ్, చుట్టూరా సేఫ్టీ గ్రిల్‌ను సమకూర్చారు. స్థానిక సర్పంచ్ పొట్నూరు ఛాయాగౌతమి, గ్రామపెద్దలు చంద్ర శేఖర్ విజ్ఞప్తి మేరకు దివీస్ సంస్థ సిఎస్ఆర్ నిధులతో వీటిని సమకూర్చినట్లు సిఎస్ఆర్ మేనేజర్ డి సురేష్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు చంద్రశేఖర్, పల్లా సన్యాసిరావు, కార్యదర్శి శశికళ, సిహెచ్ఓ స్వాతి, సిఎస్ఆర్ ప్రతినిధులు శ్రీనివాస్, పి శేఖర్‌బాబు, కనకరాజు, ఎఎన్ఎం రమణకుమారి పాల్గొన్నారు

## మంచినీటి చలివేంద్రాన్నిప్రారంభించిన తాహసిల్దార్ నాగమల్లేశ్వరరావు



మాచవరం నివాస్ న్యూస్ ప్రతినిధి ప్రజల దాహార్తిని తీంచేందుకు మంచినీటి చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని మాచవరం మండల తహసిల్దార్ నాగమల్లేశ్వరరావు అన్నారు శుక్రవారం తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో మంచినీటి చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా తాసిల్దార్ నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎంపీడీవో కార్యాలయం తాసిల్దార్ కార్యాలయాలకు వచ్చే ప్రజలతో పాటు పొలాలకు వెళ్లే బాటసారి కూడా ఈ చలివేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు ఈ చలివేంద్రంలో మెంటల్ వాటర్ ఉపయోగిస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ కీర్తి స్రవంతి సర్వే సాల్మన్ రాజ్ నాగేశ్వరరావు నరేష్ విఆర్వోలు వీఆర్ఏలు రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు

## కొండాపూర్ ఏరియా ఆసుపత్రిలో స్వచ్ఛ్ భారత్



శేరిలింగంపల్లి, నివాస్ న్యూస్ ప్రతినిధి శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని కొండాపూర్ ఏరియా ఆసుపత్రి లో జాతీయ చొరవ స్వచ్ఛ్ భారత్ అభియాన్ అనే కార్యక్రమం ఆసుపత్రులలో పరిశుభ్రత మరియు పచ్చదనాన్ని కాపాడుకునే లక్ష్యంతో డాక్టర్ విజయలక్ష్మి డి సి హెచ్ ఓ కామారెడ్డి తన బృందంతో కలిసి కొండాపూర్ ఆసుపత్రిని సందర్శించారు.సూపరిండెంట్ డాక్టర్ రాగిణి రెడ్డి ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ నిర్వహించారు.స్వచ్ఛ భారత్ శుభ్రత, పరిశుభ్రత, పచ్చదనాన్ని కాపాడుకునే లక్ష్యంతోనే ఆసుపత్రిలో స్వచ్ఛభారత్ నిర్వహిస్తున్నా మని, రోగులకు ఇన్ఫెక్షన్ లను రాకుండా నియంత్రించ వచ్చు అని అన్నారు. డి హెచ్ కొండాపూర్‌లో కాయకల్ప్ అసెస్మెంట్ పూర్తి చేసారు, ఈ కార్యక్రమంలో ఆర్ .ఎం .ఓ, డాక్టర్ చంద్ర కృష్ణ డాక్టర్లు, నర్సులు, ఆయాలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న తటవర్తి

కావలి నివాస్ న్యూస్ ప్రతినిధి మతిస్థిమితం లేని సంపంగి భూదేవి అనే మహిళ 11 నెల క్రితం రంగారెడ్డి జిల్లా శంకరపల్లి మండలం నుంచి తప్పిపోయి కావలికి చేరుకోవడం జరిగింది.కొందరు ఆర్యవైశ్య నేతలు ఆ మహిళ వివరాలను సేకరించేందుకు సామాజిక మాధ్యమాలలో ఫోటోను పెట్టడం జరిగింది. సమాచారం తెలుసుకున్న సంపంగి భూదేవి కుటుంబ సభ్యులు ఆర్యవైశ్య సంఘాన్ని సంప్రదించారు. శుక్రవారం రోజున ఒకటో పట్టణ సిఐ ఫిరోజ్ ఖాన్ సమక్షంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తటవర్తి రమేష్ ,రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ తటవర్తి వాసు ఆర్యవైశ్య సంఘం సభ్యులు సంపంగి భూదేవిని వారి కుటుంబ సభ్యులకు అప్పగించి మానవత్వం చాటుకున్నారు. మహిళ కుటుంబ సభ్యులు ఆర్యవైశ్య సంఘానికి ధన్యవాదాలు తెలిపారు ఈ సందర్భంగా సిఐ ఫిరోజ్ మాట్లాడుతూ ఇలాంటి సేవ కార్యక్రమాలు చేస్తున్న ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తటవర్తి రమేష్ ని వారి సంఘం సభ్యులను అభినందించారు.

## తెనాలి నియోజకవర్గ ముస్లిం మైనార్టీ సోదర సోదరిమణులకు ఇఫ్తార్ విందు




తెనాలి నివాస్ న్యూస్ ప్రతినిధి తెలుగు యువత తరఫున మైనార్టీ సోదర సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగినది. కృష్ణ గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిగా పాల్గొన్నారు.

## సంక్షేమమే పరమావధిగా, అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నాం : పీఏసీ చైర్మన్ ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి నివాస్ న్యూస్ ప్రతినిధి గచ్చిబౌలి డివిజన్ పరిధిలో రూ 3 కోట్ల 58 లక్షల 50 వేల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణము పనులకు,పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ గంగాధర్ రెడ్డిలు పాల్గొని శంకుస్థాపనలు చేశారు. నల్లగండ్ల ఎస్‌సి బస్తి లో రూ.40.00 లక్షలతో సీసీ రోడ్లు,శ్రీ కృష్ణ కాలనీ లో రూ.45.00 లక్షలతో సీసీ రోడ్లు,టీఎన్జీవోస్ కాలనీ లో రూ.53.50 లక్షలతో సీసీ రోడ్లు,నానక్ రామ్ గుడా లో రూ.68.00 లక్షలతో సీసీ రోడ్లు,రాయదుర్గం లోని మంగళ బస్తి,ఎస్‌సి బస్తి,కట్టెల బస్తి లో రూ.38.00 లక్షలతో సీసీ రోడ్లు,రాయదుర్గం లో రూ.30.00 లక్షలతో సీసీ రోడ్లు,తెలికాంనగర్ కాలనీ లో రూ.84.00 లక్షలతో స్ట్రాం వాటర్ డ్రెయిన్ లైన్ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు.

# వేసవి వ్యాధులు – తీసుకోవాల్సిన జాగ్రత్తలు



వేసవి ఎండలతో అనేక రుగ్మతలు వ్యాపిస్తుండటం సహజం. డీ హైడ్రేషన్ నుంచి ఫుడ్ పాయిజనింగ్ వరకూ కొన్ని వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. చాలా వ్యాధులు వైరస్‌ల వల్ల వస్తాయి. పరిశుభ్రతకు ఎక్కువ శ్రద్ధ వహించాలి. తరచుగా చేతులు, కాళ్లు కడుక్కోవాలి. ప్రయాణం చేసేటప్పుడు హ్యాండ్ శానిటైజర్ ఉపయోగించటం మర్చిపోవద్దు. శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచుకోవటం చాలా అవసరం. వేసవిలో ఎదురయ్యే ఆరోగ్య సమస్యల వివరాలు ఇవిగో

వడదెబ్బ (సన్‌స్ట్రోక్) : ఎండలో ఇష్టానుసారంగా తిరిగినా, నీరు తక్కువగా తీసుకున్నా వడదెబ్బ తగిలే ప్రమాదం ఉంది. శరీర ఉష్ణోగ్రత 104 డిగ్రీల కంటే ఎక్కువగా ఉన్నా, అయోమయం, గుండె వేగంగా కొట్టుకోవడం, శ్వాస తీసుకోవటంలో ఇబ్బంది, చెమట పట్టకపోవటం, కాళ్ళూ చేతుల నొప్పులు, శరీరం తిమ్మిరి, వాంతులు, తలనొప్పి, స్పృహకోల్పోవటం వంటివి వడదెబ్బ లక్షణాలు. వడదెబ్బ తగిలిన వ్యక్తి శరీరాన్ని చల్లబర్చాలి. తడిగుడ్డతో శరీరమంతా తుడవాలి. నీళ్లు తాగించి వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లటం ఉత్తమం. ఈ సమస్య రాకుండా ఉండాలంటే తీరు ఎక్కువగా తాగాలి. నిమ్మరసం, కొబ్బరినీరు, గ్లూకోజ్ డి వంటివి తీసుకోవాలి. ఇంట్లో ఎలక్ట్రోరల్ ఫౌడర్ లేదా ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉంచుకోండి. అవి అందుబాటులో లేకపోతే చక్కెర, ఉప్పు కలిపిన నీరు తాగండి.

విషాహారం (ఫుడ్‌పాయిజనింగ్) : ఆహారం ద్వారా వ్యాపించే వ్యాధులు వేసవిలో సాధారణం. ఇవి ఎక్కువగా హానికారక బ్యాక్టీరియా, పరాన్నజీవుల వల్ల వస్తాయి. అధిక వేడికారణంగా ఆహారం త్వరగా పాడవుతుంది. అలాంటి ఆహారం తీసుకోవటం వల్ల ఫుడ్ పాయిజనింగ్ అయ్యే ప్రమాదం ఉంటుంది. ఆహారం చెడిపోకుండా చూసుకోవాలంటే బాగా ఉడికించాలి. వండిన ఆహారాన్ని బయట వేడిలో ఉంచినప్పుడు బ్యాక్టీరియా పెరుగుతుంది. ఈ సమస్యను అధిగమించేందుకు తాజా ఆహారాన్ని తినటం ముఖ్యం. మసాలాలతో కూడిన ఆహారాన్ని తగ్గించాలి.

కంటి ఇన్ఫెక్షన్ : ఈ కాలంలో కనిపించే కొన్ని సాధారణ కంటి వ్యాధుల్లో కంటి వాపు, అలెర్జీ, కంజక్టివైటిస్ ఉంటాయి. తగినంత విశ్రాంతి కళ్లకు ఇవ్వాలి. వాటిపై ఒత్తిడి తగ్గించాలి. మీ కళ్ళు, ముఖాన్ని క్రమం తప్పకుండా శుభ్రమైన నీటితో కడగాలి. ఎండలో బయటకు వెళ్తే కళ్లజోడు వాడటం మంచిది. సమస్యలు వస్తే డాక్టరు సిఫారసు మేరకు ఐడ్రాప్స్, మందులు వాడాలి.

చర్మ సమస్యలు : సూర్యుడి అతినీలలోహిత కిరణాలు వల్ల చర్మంలోని కణాలు దెబ్బతింటాయి. ఎండలో ఎక్కువగా తిరిగితే చర్మం కమిలిపోతుంది. అధిక తేమ, వేడి కారణంగా చర్మంపై ఎరుపు దద్దుర్లు, స్వేద గ్రంథులు మూసుకుపోవటం వంటి సమస్యలు ఉత్పన్నమవుతాయి. చెమట వల్ల మచ్చలు, దురద మంట వస్తుంది. చర్మ సమస్యలు రాకుండా ఉండా లంటే వేసవిలో సన్‌స్క్రీన్ లోషన్లు వంటివి కూడా ఉపయోగించొచ్చు. వాడిన దుస్తులను ఉతక్కుండా మళ్లీ వాడకూడదు. చెమట ఎక్కువగా పడుతున్నందున స్నానం రెండుమూడు సార్లు చేయొచ్చు. శరీరానికి గాలి తగిలేలా వదులైన, చెమట పీల్చే కాటన్ దుస్తులు ధరించటం మేలు.

అతిసార : ఎండవేడి కారణంగా ఆహారం త్వరగా పాడైపోతుంది. అలాంటి ఆహారం తీసుకుంటే వేసవిలో విరోచనలు సాధారణం. కలుషిత ఆహారం తినటం, నీరు తాగటం, మద్యపాన అలవాట్లు డయేరియాకు దారితీస్తాయి. అతిసారం నుంచి దూరంగా ఉండటానికి నీటిని మరిగించిన తర్వాత మాత్రమే తాగటం అలవాటుగా చేసుకోవాలి. కూరగాయలను ముక్కలుగా చేయటానికి ముందు, తర్వాత వాటిని బాగా కడగాలి. ఇళ్లల్లో ఆహార పదార్థాలపై ఈగలు వాలకుండా చూసుకోవాలి. పాడైనవి కాకుండా వేడి వేడి ఆహార పదార్థాలు తీసుకోవటం మేలు.

చికెన్‌పాక్స్ : చికెన్‌పాక్స్ (అమ్మోరు) చాలా సాధారణ వేసవి వ్యాధుల్లో ఒకటి. ఇది అధిక జ్వరంతో శరీరంపై ఎరుపురంగులో ఉండే చిన్న దద్దుర్లు రూపంలో ప్రారంభమవుతుంది. ఇది పిల్లల్లో తక్కువ రోగ నిరోధకశక్తి ఉన్న వారిలో సాధారణంగా కనిపిస్తుంది. ఇది అంటువ్యాధి. అందువల్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి. ఇది సోకినప్పుడు బయటకు తిరగకుండా ఇంట్లో ఉండటమే మేలు. మంచి మందులు అందుబాటులో ఉన్నాయి. త్వరగా తగ్గే వీలుంది.

తట్టు : మీజిల్స్ మరో సాధారణ వేసవి వ్యాధి. మీజిల్స్‌కు కారణమయ్యే పారామిక్సో వైరస్ వేసవిలో వేగంగా సంతానోత్పత్తి చేస్తుంది. దీని ప్రారంభ లక్షణాలు దగ్గు, అధిక జ్వరం, గొంతునొప్పి, కళ్లు ఎర్రబడటం, తరువాతి దశలో, చిన్న తెల్లటి మచ్చలు ఏర్పడతాయి. మీజిల్స్ దద్దుర్లు శరీరం అంతటా కనిపిస్తాయి. మందులు వాడితే తగ్గిపోతుంది.

కామెర్లు : నీటి ద్వారా సంక్రమించే వ్యాధి. ఇది హైపటైటిస్ ఎ వల్ల వస్తుంది. ప్రధానంగా కలుషిత మైన ఆహారం, నీటి వినియోగం వల్ల వస్తుంది. సకాలంలో చికిత్స చేయకపోతే ఈ వ్యాధి కాలేయం పనితీరును ప్రభావితం చేస్తుంది. ఇది పిత్తం అధిక ఉత్పత్తికి దారితీస్తుంది.

టైఫాయిడ్ : జ్వరం వస్తే సొంత వైద్యంతో నిర్లక్ష్యం చేయొద్దు. జ్వరంతోపాటు తలనొప్పి, నీరసంగా ఎక్కువగా ఉంటే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. అపరిశుభ్ర ఆహారం, నీరు తీసు కోవటం వల్ల ఈ సమస్య వస్తుంది. కలుషిత ఆహారం, నీటి వనరులు బ్యాక్టీరియాకు సంతానోత్పత్తికి ప్రదేశంగా మారతాయి. టైఫాయిడ్ వస్తే బలహీనత, ఆకలిలేకపోవటం, కడుపులో నొప్పి, అధిక జ్వరం వంటి లక్షణాలు కన్పిస్తాయి.

గవదబిళ్ళలు : వేసవి వ్యాధుల్లో గవదబిళ్లలు అత్యంత అంటువ్యాధి. ఈ వైరల్ వ్యాధి పిల్లలను ప్రభావితం చేస్తుంది. ఈ అంటువ్యాధి సోకిన వ్యక్తి దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు వ్యాపిస్తుంది. లాలాజల గ్రంథివాపు, కండరాలనొప్పి, జ్వరం, తలనొప్పి, ఆకలి లేకపోవటం, బలహీనత వంటి లక్షణాలు కన్పిస్తాయి.

తలనొప్పి : అధిక ఉష్ణోగ్రతలతో తలనొప్పి ఎక్కువగా కనిపిస్తుంది. వేడి వల్ల వచ్చే తలనొప్పి శరీరం వేడికి ప్రతి స్పందించటం వల్ల కూడా వస్తుంది.

పైన పేర్కొన్న వ్యాధులకు అధునాతనమైన మందులు అందుబాటులో ఉన్నాయి. డాక్టరు సలహా మేరకు వాటిని ఉపయోగిస్తే అవి నియంత్రణలోకి వస్తాయి.

ఈ చిట్కాలు పాటించండి

తరచూ మంచినీరు, నిమ్మకాయ ద్రావణంతోపాటుగా ఎక్కువ మజ్జిగ తీసుకోవాలి

నారింజ, దానిమ్మ వంటి పండ్లను తినాలి

మధ్యాహ్నం 12 నుంచి 3 గంటల వరకూ బయటకు వెళ్లకండి

క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి

సూర్యకాంతికి గురి కావడాన్ని తగ్గించండి. ఉదయం లేదా సాయంత్రం మాత్రమే వ్యాయామం వంటి కార్యక్రమాలను చేయండి.

కళ్ల సంరక్షణ కోసం కూలింగ్ గ్లాసులు పెట్టుకోవాలి

లేతరంగు, తేలికైన వదులుగా ఉండే కాటన్ దుస్తులు ధరించాలి

బ్యాక్టీరియాతో ఉండే స్ట్రీట్‌ఫుడ్ తినొద్దు

ప్యాకింగ్ చేసిన పండ్లు, కూరగాయలు తీసుకోవద్దు

పండ్లు, కూరగాయల వినియోగాన్ని పెంచండి.

ఆల్కాహాల్, కెఫైన్ తీసుకోవద్దు

కూల్‌డ్రింక్స్ తాగొద్దు.

డాక్టర్ జి.అర్చన మాధురి, ఎంబిబిఎస్, ఎండి డివిఎల్, డెర్మటాలజిస్ట్,
కాస్మోటిక్ కేర్ స్పెషలిస్ట్, విజయవాడ

# గ్లిజరీన్ లేకుండానే ఏడ్చాను: చిరంజీవి



రవితేజ మెగాస్టార్ చిరంజీవి కాంబినేషన్ లో మల్టీ స్టారర్ మూవీగా వాల్తేర్ వీరయ్య ప్రేక్షకుల ముందుకి వచ్చింది. భారీ అంచనాల మధ్య రిలీజ్ అయిన ఈ మూవీ సూపర్ సక్సెస్ అందుకుంది. ఇక ఈ సినిమాలో యాక్షన్ ఎపిసోడ్స్ తో పాటు వింటేజ్ చిరంజీవిని చూసే అవకాశం వచ్చిందనే మాట ఆడియన్స్ నుంచి వినిపిస్తుంది. రెగ్యులర్ కమర్షియల్ కథ అయినా కూడా ఎక్కడ బోర్ కొట్టకుండా దర్శకుడు బాబీ అద్భుతమైన కథనంగా ఆవిష్కరించారు. చిరంజీవి రవితేజ ఈ మూవీలో అన్నదమ్ములుగా నటించిన సంగతి తెలిసిందే. ఇదిలా ఉంటే సెకండాఫ్ ఆరంభంలో రవితేజ క్యారెక్టర్ ఎంటర్ అవుతుంది. క్లైమాక్స్ ముందు చనిపోతుంది. అయితే వీరిద్దరి మధ్య వచ్చే క్లైమాక్స్ ఎపిసోడ్ చాలా ఎమోషనల్ గా సాగుతుంది. రవితేజ చనిపోయే సమయంలో అన్నయ్య వీరయ్యతో జరిగే సంభాషణ ప్రేక్షకులని భాగా కనెక్ట్ అయ్యింది. ఈ సన్నివేశం గురించి తాజాగా జరిగిన సక్సెస్ మీట్ లో చిరంజీవి ఆసక్తికర విషయాలు బయటపెట్టాడు. ఈ సీన్ లో తాను ఎలాంటి గ్లిజరీన్ వాడకుండానే కన్నీళ్లు పెట్టుకున్నా అని చిరంజీవి చెప్పారు. ఆ ఎమోషనల్ సీన్ చేసే సమయంలో నిజానికి రవితేజ కాకుండా ఇంకెవరైనా ఉంటే ఆ స్థాయిలో చేయలేకపోయేవాడినేమో అని రవితేజ చెప్పారు. రవితేజని కేవలం తన తమ్ముడుగా భావించడం వలన ఆ ఎమోషనల్ సీన్ లో గ్లిజరీన్ లేకుండా చేయగలిగానని అలాగే అద్భుతంగా స్క్రీన్ పై ప్రేక్షకులని కంటతడి పెట్టించే విధంగా వచ్చిందని స్టేజ్ పై చిరంజీవి రవితేజని ఉద్దేశించి కామెంట్స్ చేశారు. ఇప్పుడు ఇవి వైరల్ గా మారాయి. అలాగే మా ఇద్దరి కాంబినేషన్ లో వచ్చే అన్ని సీన్స్ కూడా ఫ్యాన్స్ కి పూనకాలు తెప్పించే విధంగా ఉన్నాయని చిరంజీవి అన్నారు.

# గొప్ప మనసు చాటుకున్న నందమూరి బాలకృష్ణ!

మన టాలీవుడ్ హీరోలు వెండితెరపైనే కాదు రియల్ లైఫ్ లోనూ హీరోలే. ఈ విషయాన్ని పలు సందర్భాల్లోనూ నిరూపించారు కూడా. ఇప్పటికీ తమ పేరు బయటకి రాకుండా పబ్లిసిటీకి దూరంగా పలు సేవా కార్యక్రమాలు చేస్తూ తమ సహృదయతను చాటుకుంటున్నారు. మహేష్ బాబు వేయి మందికి పైగా చిన్నారులకు హార్ట్ ఆపరేషన్ చేయించి తన గొప్ప మనసుని చాటుకుంటూ ఇప్పటికీ తన వంతుగా సహాయం చేస్తూనే వున్నారు. మెగాస్టార్ చిరంజీవి బ్లడ్ బ్యాంక్ ద్వారా సహాయం చేస్తున్నారు. పవన్ కల్యాణ్ తను చేసే సహాయం బయటికి తెలియనివ్వడం లేదు. కానీ తను తోచిన సహాయాన్ని మాత్రం కంటిన్యూ చేస్తూనే వున్నారు. ఇక యంగ్ హీరోల్లో విజయ్ దేవరకొండ కూడా కోవిడ్ నుంచి తనదైన పంథాలో మిడిల్ క్లాస్ కి సహాయం చేస్తూ తన గొప్ప మనసుని చాటుకుంటున్నారు. ఇక అగ్ర కథానాయకుడు నందమూరి బాలకృష్ణ కూడా తన వంతుగా ఎంతో మందికి సహాయపడుతున్నారు. తన తల్లి బసవతారకం పేరు మీద నెలకొల్పిన క్యాన్సర్ హాస్పిటల్ ద్వారా సేవ చేస్తున్నారు. ఎంతో మందికి డబ్బు లేకుండా ఆపరేషన్ లు క్యాన్సర్ చికిత్సలు చేయిస్తున్నారు. డబ్బులు కూడా ఇస్తూ తన గొప్ప మనసును చాటుకుంటున్నారు.



రీసెంట్ గా క్యాన్సర్ కి గురైన ఓ అమ్మాయికి తన సొంత ఖర్చులతో వైద్యం చేయించిన బాలకృష్ణ తను హోస్ట్ గా వ్యవహరిస్తున్న అన్ స్టాపబుల్ విత్ ఎన్ బికె టాక్ షో ప్రభాస్ గోపీచంద్ ల ఎపిసోడ్ కు తనని తన ఫ్యామిలీని ఆహ్వానించి వేదికగా సాక్షిగా మరి కొంత మొత్తాన్ని అందించిన సహృదయతను చాటుకున్నారు. తన చుట్టూ వున్న ఆళ్లపై అభిమానులపై బాలయ్య ఫైర్ అవుతాడనే టాక్ వుంది. అది బాలయ్యలోని ఓ కోణం మాత్రమే. తన సహాయం అర్థించకపోయినా ఆపదలో వున్న వారి గురించి తెలుసుకుని బాలయ్య స్పందిస్తుంటారు. ఆ కుటుంబానికి ఆర్థకంగా అండగా వుంటున్నారు. రీసెంట్ గా మరోసారి బాలకృష్ణ తన గొప్ప మనసుని చాటుకుని అందిరి ఆశ్చర్యపరిచారు. అనంతపురంకు చెందిన ఓ అమ్మాయి ఇంటర్ చదువుతూ బోన్ క్యాన్సర్ తో బాధపడుతోంది. తన ట్రీట్మెంట్ కోసం డాక్టర్లు రూ. 10 లక్షలు ఖర్చవుతుందని చెప్పారట. వారి ఆర్థిక స్తోమత అంతంత మాత్రంగానే వుండటంతో పాపకు చికిత్స చేయించలేకపోతున్నారట. ఈ విషయం తెలుకున్న నందమూరి బాలకృష్ణ వెంటనే వారికి ఫోన్ చేశారట. విషయం తెలుసుకుని పాప ట్రీట్మెంట్ కోసం డాక్టర్లతో మాట్లాడి వెంటనే ట్రీట్మెంట్ ని మొదలు పెట్టించారట బాలయ్య. ఈ విషయం తెలిసి బాలయ్య అభిమానులు జై బాలయ్య అంటూ నెట్టింట ట్రెండ్ చేస్తున్నారు.

# మరో ఫెస్టివల్ కు టార్గెట్ సెట్ చేసిన సూర్య


కోలీవుడ్ లో స్టార్ హీరోగా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపుని సొంతం చేసుకున్న నటుడు సూర్య. జైభీమ్ ఆకాశం నీ హద్దురా సినిమాతో సూర్య గత రెండేళ్ళు సూపర్ బ్లాక్ బస్టర్ హిట్స్ ని తన ఖాతాలో వేసుకున్నాడు. అలాగే నేషనల్ అవార్డులని కూడా సొంతం చేసుకున్నాడు. ఈ రెండు సినిమాలు రిలీజ్ అయిన అన్ని భాషలలో సూపర్ హిట్ అయ్యాయి. కోలీవుడ్ రేంజ్ లోనే తెలుగులో కూడా సూర్యకి మంచి ఫ్యాన్ క్రేజ్ ఉంది. ఆయన సినిమాలకి మంచి ఓపెనింగ్స్ కూడా వస్తాయి. సూర్య నుంచి ఒక సినిమా వస్తుంది అంటే కచ్చితంగా అందులో ఏదో ఒక ప్రత్యేకత ఉంటుంది అనే అభిప్రాయం ప్రేక్షకులలో ఉంది. ఇదిలా ఉంటే ప్రస్తుతం సూర్య శివ దర్శకత్వంలో పాన్ ఇండియా ప్రాజెక్ట్ చేస్తున్న సంగతి తెలిసిందే. భారీ బడ్జెట్ తో పీరియాడికల్ బ్యాక్ డ్రాప్ లో ఈ మూవీ తెరకెక్కుతుంది. ఈ సినిమాలో హీరో సూర్య వారియర్ రోల్ లో కనిపించబోతున్నాడు. దిశా పటాని ఈ సినిమాలో హీరోయిన్ గా కనిపించబోతుంది. భారీ బడ్జెట్ తో పాటు భారీ



తారాగణంతో ఈ మూవీని దర్శకుడు సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తుంది. హిస్టోరికల్ నేపథ్యంలో కథని చెప్పబోతున్నాడని తెలుస్తుంది. ఓ విధంగా చెప్పాలంటే సూర్య కెరియర్ లో మొదటి ఇలాంటి హిస్టోరికల్ బ్యాక్ డ్రాప్ లో క్యారెక్టర్ చేస్తున్నాడు.

నివాస్ న్యూస్ సినిమా

# కీర్తి సురేష్ రెట్రో లుక్ లో అదరగొట్టేసింది!



క్రేజీ హీరోయిన్ కీర్తి సురేష్ మహానటి తరువాత తన పంథా పూర్తిగా మార్చుకుంది. ఓ పక్క కమర్షియల్ హీరోయిన్ గా సినిమాలు చేస్తూనే మరో పక్క తన టేస్ట్ కి తగ్గ లేడీ ఓరియెంటెడ్ మూవీస్ చేస్తూ రెండు రకాల సినిమాలతో తన కెరీర్ ని బ్యాలెన్స్ చేసుకుంటూ పక్కా ప్లానింగ్ తో వెళుతోంది. ప్రస్తుతం తెలుగులో నేచురల్ స్టార్ కథానాయకుడిగా నటిస్తున్న యాక్షన్ డ్రామా దసరా లో హీరోయిన్ గా నటిస్తోంది. ఈ మూవీని మార్చి 30న భారీ స్థాయిలో పాన్ ఇండియా మూవీని ఐదు భాషల్లో రిలీజ్ చేయబోతున్నారు. ఇక ఈ మూవీతో పాటు మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న భోళా శంకర్ లోనూ కీర్తి సురేష్ నటిస్తోంది. అయితే ఇందులో తనది హీరోయిన్ క్యారెక్టర్ కాదు. చిరుకు చెల్లెలిగా కనిపించబోతోంది. తమిళ మూవీ వేదాలం ఆధారంగా ఈ మూవీని రీమేక్ చేస్తున్నారు. మెహర్ రమేష్ రూపొందిస్తున్న ఈ సినిమాని ఏకె ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్ పై అనిల్ సుంకర నిర్మిస్తున్నారు. త్వరలో ఈ మూవీ ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఇదిలా వుంటే రెండు కమర్షియల్ ఎంటర్ టైనర్ లలో నటిస్తే ఓ హీరోయిన్ ఓరియెంటెడ్ మూవీలో నటిస్తున్న కీర్తి సురేష్ తాజాగా ఓ మహిళా ప్రధాన మూవీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసింది.